THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | 100036 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 311 ** హైద్రాబాద్, మంగళవారం, 28-12-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

బియ్యం అక్రమ రవాణా అక్రమ నిల్వలు

హైద్రాబాద్, డిసెం 27

మంజీరా నది మీదుగా మహారాష్ట్రానికి చేరవేస్తున్న 11 క్వింటల్స్ బియ్యాన్ని అక్రమ రవాణా నిరోధక పోలీసువారు పట్టుకున్నారు. ఈ సంబంధంగా రాములు, మహ్మద్ ఖాజా, యెల్లప్పల పై కోర్టులో నేరం ఆరోపించబడినది. బోధన్‌లో ఒక బియ్యం మిల్లుపై రెవెన్యూ అధికారులు దాడిచేసి సాగ్లు బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

తాష్కెంట్ సమావేశ చర్చనీయాంశాలు

ప్రతిపక్షాల నాయకులతో ప్రధాని సంప్రదింపులు

జనవరి 3 వ తేదీన తాష్కెంట్‌కు ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెం 27

పర్సిడెంటు అయూబ్ ఖాన్ మరియు తమ మధ్య శాస్త్రీయంటులో జరుగబోయే సమావేశములో చర్చించబోయే అంశాల గూర్చి ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి జనవరి మొదటి తేదీ సాయంత్రం 5-15 నిమిషాలకు పార్లమెంటులోని వివిధ రాజకీయ పక్షాల నాయకులతో సంప్రదిస్తారు.

జనవరి నాల్గవ తేదీన తాష్కెంటు సమావేశం ప్రారంభమవుతుంది. ప్రధాని ఒకరోజు ముందుగా తాష్కెంట్ వెళ్లుతారు.

నేటి సాయంత్రం ప్రధాని శ్రీ శాస్త్రి తాష్కెంటులో తాము జరపబోయే చర్చలకు సన్నాహ సూచకంగా కేంద్ర మంత్రి వర్గ సభ్యులతో పరిశీలన ఫలితాలు అంత తృప్తికరముగాలేవని ఆయనఅన్నారు.

20 విద్యార్థులకు పి. హెచ్. డి. పట్టం ఇవ్వబడింది. దానిలో 9 గురు విజ్ఞాన శాస్త్రములోను, 11 మంది అర్ట్సులోను ఈ పట్టాలు పొందారని ఆయన అన్నారు.

ఈసంవత్సరం అనేక కొత్త కోర్సులు ప్రారంభింపబడ్డాయని, ఆయనతెలియ చేశారు.

జాతీయ విద్యార్థి దళ రక్షణ బాలురందరూ పాఠశాలని నిర్బంధముచేయబడింది. కాని ఇంకనూ జాతీయలక్ష్యము ఐచ్ఛికంగానే యున్నది. నేటివి సెంటులలో 8600 మంది ఎన్. సి. సి. వారు పౌరరక్షణకుసంబంధించినవిషయాలలో శిక్షణ పొందారని, అత్యవసర పరిస్థితుల్లో వీరిలో 800 మంది వంతెనలను ప్రభుత్వ కార్యాలయాలను రక్షించుటకు నియమింపబడి పోలీసువారు ఇంకనూ అధిక బాధ్యతాయుతమైన పనులు చేయుటకుగుర్తించుటకు అవకాశము కలుగజేశారని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరములో దాదాపు 12 లక్షల రూపాయల భవనాలు నిర్మింపబడ్డాయని, దాదాపు 48 లక్షలరూపాయల భవనాలు యింకనూ నిర్మాణములో ఉన్నాయని డాక్టరు రెడ్డి తెలిపారు.

విశ్వవిద్యాలయాలబిల్లునుగూర్చి మాట్లాడుతూ ప్రాంతీయ విశ్వవిద్యాలయంలోను విద్యావేత్తలలోను విశ్వవిద్యాలయాల భవిష్యత్తును గురించి కొంత ఆందోళనభావము ఏర్పడిందని, కాని విశ్వవిద్యాలయాలకు ఇదివరకు వలె స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నవాడే అని ప్రజలకు తృప్తికరముగా పని చేయగలవని, ఈ విషయములో ఇటీవల వెలువడిన వార్తల ప్రకారము కేంద్ర మంత్రిత్వ శాఖ విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషన్ వారితో చర్చలు జరిగినదాని వలన సఫలితాలు కలుగవచ్చునని తాను భావిస్తున్నానని డాక్టర్ రెడ్డి వ్యక్తపరిచారు.

అత్యవసర పరిస్థితి ప్రమాదాల భీమా పథకం

వచ్చే మూడు నెలలకు చెల్లించవలసిన ప్రీమియం రేట్లు

న్యూఢిల్లీ, డిసెం 27

అత్యవసర పరిస్థితి ప్రమాదాల సరుకులు, ఫ్యాక్టరీల భీమా పథకం క్రింద 1966, జనవరి 1వ తేదీ ఆరంభమయ్యే మూడు నెలల కాలానికి గాను చెల్లించవలసిన ప్రీమియం రేట్లను భారత ప్రభుత్వం నిర్ణయించింది. 1965 డిసెంబరు 31వ తేదీతో అంతమైన మూడు నెలలకు చెల్లించిన ప్రీమియం రేట్లకు ఇప్పటి రేట్లకు తేడా ఏమీలేదు. ఈ రేట్ల ప్రకారం సరుకులు నిలువ చేసే సంస్థల విషయంలో భీమా చేసిన మొత్తానికి నూటికి పది పైసలు చొప్పున, ఫ్యాక్టరీల విషయంలో నూటికి 15 పైసల చొప్పున చెల్లించాలి. 1966 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకుగాను ఈ ప్రీమియం 1966 జనవరి 15వ తేదీలోగా చెల్లించాలి. ఇంతే కాక పాత బకాయిలు ఏమీ లేకుండా చూసుకోవాలి.

వీట్నాంలో తిరిగి పోరాటం ప్రారంభం

అమెరికా దళాలే యుద్ధ విరమణ ఉల్లంఘించినట్లు ఆరోపణ

హాంగ్ కాంగ్, డిసెం 27

క్రిస్మస్ సందర్భంగా పాటించిన యుద్ధ విరమణను అమెరికా దళాలు ఉల్లంఘించినట్లు ఉత్తర వీట్నాం నేడు ఆరోపించింది. యుద్ధవిరమణ పాటించడాన్ని అమెరికా దళాలు అనుసరించవలేనని ఆ ఆరోపణలో ఉంది

30 గంటల యుద్ధవిరమణ ఒప్పందం పూర్తి అయిన వెంటనే భారీ యెత్తున వీట్నాం యుద్ధరంగములో తిరిగి కాల్పులు ప్రారంభమయ్యాయి. ఒప్పందపు కాలం పూర్తవగానే నాల్గు గంటల సేపు అతిభీషణంగా అమెరికా దళాలు శతఘ్ని వర్షం కురిపించాయి.

మహిళా లాయర్ల సభలు

ఎర్నాకులం, డిసెం 27

భారత మహిళా లాయర్ల ఫెడరేషన్ రెండవ మహా సభలు రేపు ఇక్కడ ప్రారంభమవుతాయి. వీరికి ఆంధ్రప్రదేశ్ లోంబాయి కలకత్తా ఢిల్లీ మద్రాస్ మధ్య ప్రదేశ్ మైసూర్ పంజాబ్‌ల నుండి మూడు వందల మంది మహిళా లాయర్లు హాజరవుతున్నారు. రాజ్యసభ డిప్యూటి చైర్మన్ శ్రీమతి వయొలెట్ అల్వా ఈ సభలకు అధ్యక్షత వహిస్తున్నారు. కేరళ గవర్నర్ ఎ. పి. జైన్ ప్రారంభోత్సవంచేస్తారు.

బక్షి గులాం మహ్మద్ పై కేసు కొట్టివేత

జమ్మూ, డిసెం 27

జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి బక్షి గులామ్ మహమ్మద్ పై అవినీతి ఆరోపణల విచారణకు కమిషన్‌ను పర్యవేక్షిస్తూ చేసిన ఉత్తర్వు చెల్లనేరదని ఆ తనికి వ్యతిరేకంగా ప్రారంభించిన కేసును జమ్మూ కాశ్మీర్ హైకోర్టు ఫుల్ బెంచి కొట్టివేసింది.

కార్మిక మంత్రికి పితృ వియోగం

హైదరాబాద్, డిసెం 27

రాష్ట్ర సమాచార కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి గారి తండ్రి బచ్చువీరన్న వయస్సు 80 సంవత్సరాలు నేటి సాయంత్రం సికింద్రాబాద్ గాంధి ఆస్పత్రిలో దివంగతులయినారు. వీరికి శ్రీ గురుమూర్తి కాక మరో కుమారుడు నలుగురు కూతుళ్లు కలరు. ఈవార్త తెలియగానే ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డి యితర మంత్రులు ఉన్నతాధికారులు అనధికారులు గురుమూర్తి కి కలసి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. రేపు ఉదయం వీరిఅంత్యక్రియలు అప్పిలాల్ పేట శ్మశానవాటికలో జరుగుతవి.

బస్తర్ జిల్లాలోని బైలదిల్లా ప్రాంతం

ప్రధాన పారిశ్రామిక కేంద్రం అవుతుందని శ్రీ సంజీవరెడ్డి

జగదల్‌పూర్, డిసెం 27

మధ్య ప్రదేశ్‌లోని బస్తర్ జిల్లాలో గల బైలదిల్లా ప్రాంతంలో త్వరలో ఉక్కు కర్మాగారం ఏర్పడుతుందని కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి అన్నారు. నిన్న వీరు బైలదిల్లా ప్రాంతాన్ని దర్శించారు. కొద్ది సంవత్సరాలలో ఇది పారిశ్రామిక కేంద్రం కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

భారతదేశానికి 40 లక్షల పౌండ్ల "కిప్పింగ్" అప్పు

ఒప్పందంపై న్యూఢిల్లీలో గత వారంలో సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 27

బిటిష్ ప్రభుత్వము నుంచి భారత ప్రభుత్వానికి పౌ 40 లక్షలు అప్పుగా లభించే ఒప్పందముపై న్యూఢిల్లీలో డిసెంబరు 20వ సంతకాలు జరిగినవి. భారత ప్రభుత్వం తరపున ఆర్థిక శాఖ సహాయ కార్యదర్శి శ్రీ సి.ఎస్. కృష్ణమూర్తి, బిటిష్ హైకమిషనర్ తరపున బిటిష్ హైకమిషనలో ఆర్థిక వాణిజ్య విభాగం అధిపతి శ్రీ ఎ. మిడ్‌గ్లే ఒప్పందము మీద సంతకాలు చేశారు. ఇట్టి అప్పులను భారతదేశానికి లభింపజేయవలసినదిగా సూచించిన సర్ వార్నన్ కిప్పింగ్ పేరిట ఈ అప్పును "కిప్పింగ్" అప్పు అని వ్యవహరిస్తారు. ఇండియాలో లోహాలను ఉపయోగించే పరిశ్రమ అభివృద్ధికి ఈ డబ్బును ఉపయోగించుకొనవచ్చు.

ఇంతకు ముందు ఒకసారి పౌ 50 లక్షలు పౌ 1 కోటి బిటిష్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి అప్పుగా ఇచ్చినది. ఇప్పుడు ఇచ్చిన మొత్తముతో కలిసి ఈ సంవత్సరము పౌ 1 కోటి 90 లక్షలు భారతదేశానికి బిటిష్ ఇచ్చినట్లవుతుంది.

ఇప్పుడు ఇచ్చినది వడ్డీలేని అప్పు. 25 సంవత్సరాలలో యీ మొత్తాన్ని చెల్లించవచ్చు. వాయిదాల చెల్లింపు ఏడుసంవత్సరాల వరకూ ప్రారంభము కాదు.

కిందటి ఏప్రిల్ లో భారత సహాయ దేశాల సమావేశములో వాగ్దానము చేసిన పౌ 8 కోట్ల అప్పులో భాగంగా బిటిష్ ప్రభుత్వము ఈ అప్పు భారత ప్రభుత్వానికి ఇస్తున్నది. జూన్, అక్టోబర్ లో ఇచ్చిన పౌ 50 లక్షలు పౌ 1 కోటితో కలిసి ఈ వాగ్దానము ప్రకారము ఇవ్వవలసిన సొమ్ములో ఈ మొత్తంతోకలిసి పౌ 1 కోటి 90 లక్షలు ఇచ్చినట్లయింది.

ఇదివరకటి కిప్పింగ్ అప్పుల వలెనే యీ అప్పు మొత్తము కూడా ప్రయివేటు ఇంజనీరింగ్ సంస్థలకు లభించుతుంది. ఇండియాలో ఇంజనీరింగు పరిశ్రమకు బిటిష్ ఇంజనీరింగ్ పరిశ్రమలోనూ, ప్రయివేటులోనూ సన్నిహిత సంబంధంఉన్నది. బిటిష్ నుంచి విడిభాగాలూ, పరికరాలవంటి వాటిని పన్నుయిచేసుకొనే భారతీయఇంజనీరింగ్ సంస్థలకు ఈ డబ్బు లభించుతుంది.

ధవళేశ్వరంరోడ్డు బ్రిడ్జి రాజమండ్రి రైలురోడ్డు బ్రిడ్జి

పరస్పరం భిన్నమైనవి కావని కేంద్ర మంత్రి డాక్టర్ కె. యల్. రావు వెల్లడి

హైదరాబాద్, డిసెం 27

ధవళేశ్వరంవద్ద గోదావరి పై నిర్మించే రోడ్డు బ్రిడ్జి మరియు రాజమండ్రి సమీపంలో ఈ నదిపై నిర్మించే రైలు రోడ్డు బ్రిడ్జి రెండూ అవసరమేనని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అన్నారు.

ధవళేశ్వరంవద్ద కాటేరాక్ కేవలం ప్రత్యామ్నాయపు పని అని పాత ఆనకట్టకు మారుగా ఇది కట్టబడుతున్నదని దీని నిర్మాణం భాగాలుగా ఆరు ఏండ్లలో పూర్తి అవుతుందని శ్రీ రావు వివరించారు ఇక రాజమండ్రి వద్ద నిర్మించే రోడ్డు బ్రిడ్జి మూడు వాగ్లు సంవత్సరాలలోగా పూర్తి అవుతుందని ఇది నదిని దాటవలసిన మేరను తగ్గించుతుందని 18 అడుగుల వైశాల్యం ఉంటుందని ఎంతటి బరువు సరుకుల రవాణా చేయడానైనా తట్టుకొనగలదని దీనిపై లారీ ట్రాఫిక్ ను మార్గం రెగ్యులేట్ చేస్తారని వీరు తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజ్ ను ముప్పుదు వెదల్పుచేసే అవకాశాన్ని ఉంచినిర్మించడం జరుగుతుందన్నారు. ఈ బ్యారేజ్ ఇప్పటి ఆనకట్టకన్నా 150 అడుగుల ఎత్తుంటుంది. దీని నిర్మాణపు ఖర్చు 15 కోట్లని అంచనా ఇక బ్రిడ్జి నిర్మాణానికి రు. 2 కోట్లవుతుంది.

మణియార్డర్లబట్వాడాకు ఇండియా-కెనడాల మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెం 27

కెనడా-భారతదేశాల మధ్య సరాసరి మణియార్డర్లు పంపుకోటానికి సౌకర్యము కలిగిస్తూ ఉభయదేశాల మధ్య జరిగిన ఒప్పందంపై ఈ రోజున సంతకాలు జరిగాయి.

ఈఒప్పందం ప్రకారం కెనడానుంచి వచ్చే మణియార్డర్లకు కెనేడియన్ డాలర్లతో డబ్బు పుచ్చుకొని దానికి సమాన మొత్తాన్ని రూపాయలలో చెల్లిస్తారు. మణియార్డర్ మొత్తంలో నూటికి అర్ధరూపాయి చొప్పున భారతదేశము కమిషన్ పొందవచ్చు.

ఇంతవరకు కెనడా నుంచి మణియార్డర్లు బిటిష్ ద్వారా వస్తున్నాయి. భారతదేశం నుంచి కెనడాకు వస్తుతానికి మణియార్డర్ సర్వీస్‌ను అపుచేశారు.

ప్రస్తుతం ఈ దేశంలో 107 దేశాల నుంచి మణియార్డర్లు స్వీకరించటము జరుగుతున్నది. వీటి విలువ ఏడాదికి సుమారు రు. 2.50 కోట్లు వుంటుంది.

తాష్కెంట్ సమావేశం

పత్రికా రచయితలకు ప్రయాణ సౌకర్యాలు

న్యూఢిల్లీ, డిసెం 27

భారత-పాకిస్తాన్‌ల మధ్య చర్చలు జరిగే సందర్భంలో తాష్కెంటుకు వెళ్ళదలచిన పత్రికా రచయితలకు, తాష్కెంట్ వెళ్ళిరావటానికి, అక్కడ ఉండటానికి మెర్క్యూరీ ట్రావెల్స్ తగు ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలుస్తున్నది.

తాష్కెంట్ వెళ్ళదలచిన పత్రికా రచయితలు మెర్క్యూరీ ట్రావెల్స్‌కు చెందిన శ్రీ భూషన్‌ను కలుసుకొని ఈ విషయమైచర్చించవచ్చును. రష్యా రాయబారి కార్యాలయానికి చెందిన శ్రీ ఫెయిర్కో విస్కీని కలుసుకొని వీసాలు పొందవచ్చును.

నాణాల ఎగుమతులు

న్యూఢిల్లీ, డిసెం 27

చెలామణి నుంచి తీసివేసిన నాణాలతోసహా వేరేరూ విలువగల నాణాలను ఇప్పుడు స్వేచ్ఛగా యెగుమతి చేయవచ్చును.

విదేశాలకు ఎగుమతి చేయడానికి వీటిని ఈ క్రింద వివరించిన రేట్ల ప్రకారము ఖరీదుచేయవచ్చు.

1. చెహూర్రి సమూనాలు: బంగీలో సహా ఒక్కొక్కటి రూ. 15లు చొప్పున (ప్యాకింగ్, పోస్టేజి అదనం).

ఉత్పత్తిభర్పు, ఇతర ఖర్చులకింద నూటికి 50 వంతుల చొప్పున తీసుకొని ఇతర నాణాలను విక్రయించవచ్చును.

2. చెలామణి నుంచి తీసివేసిన నాణాలు: అసలు ఖరీదుతోడు నూటికి 50 వంతుల ధరకు లేదా అసలు విలువకు తోడుగా నూటికి 50 వంతుల ధరకూ (పని ఎక్కువైతే అది) విక్రయించవచ్చును.

3. ప్రస్తుతం అమల్లోవున్న నాణాలు: వాటి అసలు విలువకు అవి విక్రయించబడుతాయి.

తొలి తెలుగు బోధనగల కళాశాల ఏర్పాటు

కళాశాలలు పెరిగినా విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నట్లు డాక్టర్ డి.ఎస్. రెడ్డి నివేదిక

హైదరాబాద్, డిసెం 27

ఉస్మానియా విశ్వవిద్యాలయ సార్ధశతాబ్ది సందర్భాన ఉపాధ్యక్షుడు డా. డి. ఎస్. రెడ్డి తన నివేదికనుసమర్పిస్తూ ప్రథమంగా ఈ సంవత్సరము కళాశాలల సంఖ్య పెరిగినప్పటికీ విద్యార్థుల సంఖ్య తగ్గిందని వెల్లడిచేశారు.

కళాశాలలు 11 పెరిగినా యని విద్యార్థుల సంఖ్య 164 తగ్గిందని గత సంవత్సరం 80 వేల 84 నుండి ఈ సంవత్సరం 29 వేల 870 కి తగ్గిందని, ముఖ్యంగా హ్యూమానిటిస్‌లో 7,881 నుండి 4848 కి తగ్గిందని ఆయన తెలియచేశారు. కాని కాలేజీల సంఖ్య యీ సంవత్సరం 5290 నుండి 5670 కి అనగా 380 పెరిగిందని ఆయన తృప్తిని వెలిబుచ్చారు.

విశ్వవిద్యాలయ, అనుబంధ కళాశాల సంఖ్య మాత్రము దాదాపు పెరుగు, తరుగు లేకయున్నదని, వీరి మొత్తంసంఖ్య 12,245 అయినప్పటికీ విశ్వవిద్యాలయ కాలేజీ కళాశాలల్లో 4869 మంది ఉన్నారని ఆయన తెలియచేశారు. మరియొక విశేషమేమనగా నగర కళాశాలల్లో సంఖ్య 22,27 నుండి 22862 కు పెరిగిందని కూడా ఆయన వ్యక్తపరిచారు

దీనినిబట్టి నగరేతర ప్రాంతాలలోని కళాశాలల్లో సంఖ్య తగ్గిందనీ దీనికి కారణం ప్రత్యేకంగా ప్రారంభింపబడిన కళాశాలకు క్రొత్త విద్యార్థులు రాక, పాత కళాశాలల్లో యింతకు పూర్వమున్నవారే ఈ కళాశాలలకు వచ్చి వుండాలని ఆయన అన్నారు.

ఆంగ్లము బోధనా భాషగా లేని రెండు కళాశాలల్లో మహావిద్యాలయములో 98 మంది, ఉర్దూ సాయం అర్ట్సు కళాశాలలో 72 మంది విద్యార్థులు మాత్రమేఉన్నారని, హ్యూమానిటిస్, విజ్ఞాన శాస్త్రాలు అధ్యయనము చేయు విద్యార్థుల నిష్పత్తి 6848: 28122 ఉన్నదని ఆయన తెలియ చేశారు.

రాబోవు సంవత్సరము స్వామి వివేకానంద విద్యాసమితివారు తెలుగు బోధనాభాషగా కళాశాలను ప్రారంభించనున్నారని బి.వి.ఆర్. ఆర్. మహిళా కళాశాలలో వలె గాక ఇచ్చటఎక్కువ మంది విద్యార్థులు చేరగలరనిఆశిస్తున్నానని ఆయనఅభిప్రాయం వెలిబుచ్చారు.

పట్టభద్రానంతర పరీక్షలలోను, వృత్తికి సంబంధించిన పరీక్షలలోను ఫలితములు తృప్తికరముగా ఉన్నాయి, కాని పట్టభద్ర పరీక్షా ఫలితాలు అంత తృప్తికరముగాలేవని ఆయనఅన్నారు.

20 విద్యార్థులకు పి. హెచ్. డి. పట్టం ఇవ్వబడిందని దానిలో 9 గురు విజ్ఞాన శాస్త్రములోను, 11 మంది ఆర్ట్సులోను ఈ పట్టాలు పొందారని ఆయన అన్నారు.

ఈసంవత్సరం అనేక కొత్త కోర్సులు ప్రారంభింపబడ్డాయని, ఆయనతెలియ చేశారు.

జాతీయ విద్యార్థి దళ రక్షణ బాలురందరూ పాఠశాలని నిర్బంధముచేయబడింది. కాని ఇంకనూ జాతీయలక్ష్యము ఐచ్ఛికంగానే యున్నది. నేటివి సెంటులలో 8600 మంది ఎన్. సి. సి. వారు పౌరరక్షణకుసంబంధించినవిషయాలలో శిక్షణ పొందారని, అత్యవసర పరిస్థితుల్లో వీరిలో 800 మంది వంతెనలను ప్రభుత్వ కార్యాలయాలను రక్షించుటకు నియమింపబడి పోలీసువారు ఇంకనూ అధిక బాధ్యతాయుతమైన పనులు చేయుటకుగుర్తించుటకు అవకాశము కలుగజేశారని ఆయన తెలిపారు.

సాగర్ ప్రాజెక్టు నిర్మాణం:

ఒక్కరోజులో 6 న్నర లక్షల విలువపని పూర్తి

హైదరాబాదు, డిసెం 27

నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణములో ఒక్కరోజున 6.5 లక్షలరూపాయల విలువచేసే 2567 యూనిట్ల పని జరిగిన ఉదంతం నేడిచ్చటవెల్లడయింది

1958 లో ఆనకట్ట నిర్మాణము ప్రారంభమయిన నాటినుండి ఏ రోజూ 1835 యూనిట్లకుమించి పని జరుగలేదు. 1965 డిసెంబరు 24 వ తేదీన 2567 యూనిట్ల కాంక్రీటు పని. కాపీ పని జరిగింది. ఇదిమామూలుగా జరుగుతున్న పనికి రెట్టింపు.

ఇంతవేగంగా పనిక్రాంతా ప్రాజెక్టు నిర్మాణంలోకూడాజరుగలేదు. మానవశ్రమ శక్తినే ప్రధానముగా వినియోగించి ప్రణాళికలో నిర్మించబడిన యీ ప్రాజెక్టులోనూ పని ఇంత చురుకుగా జరుగలేదు. ఇంతటి భారీ ప్రాజెక్టు నిర్మాణంలో, అతి తక్కువ యంత్ర శక్తిని వినియోగిస్తూ ఇంత పరిమాణపు పనిని చేయటం అనేది మరే ఆనకట్టల నిర్మాణంలోనూ జరుగలేదు

1967 వ సంవత్సరానికి పూర్తి చేయాలన్నది లక్ష్యమయినా 1966 జూన్ నాటికే ఆనకట్ట మొత్తం పెంచవలసివుంటుందనీ, అందువేత కాలువలకు నీటిని వదలే అవకాశం ఉంటుందనీ అంటున్నారు. దీనికి ఒక్క వరద మాత్రం ఉంటే అర్థిక వనరుల లోటు లేనపక్షంలో ఆ కార్యం సాధించబడుతుంది.

ఈ ప్రాజెక్టు నిర్మాణంలో 27 అడుగుల వ్యాసం పరిమాణంలో గుర్రం జాడా ఆకారములో తొలువబడుతున్న సొరంగం ఒక విశిష్టమైన భాగం. దీని పొడవు 2590 అడుగులు, దీనిగుండా 20 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. దీని నిర్మాణానికి 2.2 మిలియన్ ఘనపుటడుగుల మట్టి తవ్వకము గాని, రాయిని వగల గొట్టడం గాని జరుగవలసి ఉంది. దీనిలోపల భాగాన్ని సిమెంటు చేయాలి. ఈసొరంగము నిర్మాణంలోనూ రూపంలోనూ భారత దేశంలో అపురూపమైనదిగా యెంచబడుతున్నది.

ప్రియురాలి హంతకునికి జన్మఖైదు

ఏలూరు, డిసెం 27

వీరమ్మను హత్యచేసినందుకు బి. సుబ్బారావు అనువానికి జిల్లామరియు సెషన్స్ జడ్జి జన్మఖైదు విధించారు. ఈతను వీరమ్మతో అక్రమ సంబంధాన్ని కలిగివున్నాడట. ఆమె మరొకరితో ప్రేమ సంబంధాన్ని పెట్టుకున్నదని అనుమానించి ఆమెను చంపివేశాడని పారవేశాడు.

జులైనాటికి వాల్తేరు-గూడూరుజంటు రైలు మార్గం

పిఠాపురం-సామర్లకోటల మధ్య డబుల్ లైనుకు ప్రారంభోత్సవం

రాజమండ్రి, డిసెం 27

పిఠాపురం - సామర్లకోటల మధ్య రెండో రైల్వే లైనుకు నిన్న ప్రారంభోత్సవం జరిగింది.

కాకినాడ హైవేస్ సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీ వి. అత్యుత రాయ్యగుడ్సు రైళ్ళ రాకపోకలకు ఈ జంట లైనును విడుదల చేశారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ వి. పి. ఐ. శాస్త్రి ఈ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు.

ఈ జంట లైను 12 కి.లో మీటర్ల పొడవు ఉంది. దీనికై 78 లక్షలు వ్యయమైంది.

వచ్చే మార్చి నెలాఖరులోగా అన్నవరం, హంసవరాల మధ్య నుంచి 8 కి.లో మీటర్ల జంటలైను నిర్మాణం కూడా పూర్తి కాగలదనీ ఎన్నో కష్ట నష్టాలకు లోబడి ఈ లైను పూర్తి చేయబడిందనీ శ్రీ శాస్త్రి వివరించారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ కాగరాజన్ ప్రసంగిస్తూ కొత్త లైనుకై 57 మైలర్ వంతెనలు. వాల్గు పెద్ద వంతెనలు నిర్మాణం కావలసి వచ్చిందన్నారు దువ్వాడ - గోపాలపట్నాల మధ్య మరో 10 కి.లో మీటర్ల జంట లైను కూడా పూర్తి చేస్తే వాల్తేరు-గూడూరుల మధ్య జంట మార్గం కూడా వచ్చే జులైలోగా పూర్తి చేయబడగలదనీ అప్పుడు ఈ జంట రైలు మార్గంపై ప్రయాణీకుల రైళ్లు, సరుకుల రైళ్లు కూడా నడుస్తాయనీ వివరించారు.

భారతీయ రక్షణ నిధికి విరాళం

పాట్నా, డిసెం 27

దేశంలోని అన్ని సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు 1964-65లో జాతీయ రక్షణ నిధికి రు. 50 లక్షలు విరాళంగా ఇచ్చారు. అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ వార్షిక నివేదికలో ఈ సమాచారం ఇవ్వబడింది.

విశ్వ విద్యాలయాలలో విద్యార్థి గృహాల నిర్మాణం

నాలుగింటికి విశ్వ విద్యాలయాల గ్రాంట్ల కమిషన్ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెం 27

రాజస్థాన్, ఇందోర్ విశ్వవిద్యాలయాలు ఎస్.వి విద్యాపీఠానికి చెరొకరూపాయలు, బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి రు. 94 వేలు విద్యార్థి గృహాల నిర్మాణానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మంజూరు చేసింది. జీవాజీ, కర్ణాటక ఉస్మానియా విశ్వవిద్యాలయాలు విద్యార్థిగృహాల నిర్మాణానికై అందజేసిన ప్లానులు మరియు అంచనాలకు ఈ కమిషన్ ఆమోదం లభించింది. 1961లో విద్యార్థిగృహాల స్కీము రూపొందించినప్పటి నుండి మొత్తం 81 విశ్వవిద్యాలయాలు కమిషన్‌కు ఈగృహాల నిర్మాణపు ప్రతిపాదనల పంపినవి. ఇట్టిగృహాలలో తదనుగుణంగా విద్యార్థులకు చదువుకునే సౌకర్యం లభిస్తుంది.

కూకట్‌పల్లిలో హిందుస్థాన్ మెషిన్ టూల్స్ అనుబంధ ఫ్యాక్టరీ నిన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

అకాల శిశుమరణాలకు కారణాలు

పశ్చిమ జర్మనీ పరిశోధనలు

హాంబర్గు, డిసెం 27

అకాల శిశు మరణాలు యింత అధికంగా సంభవించడానికి గత కొంతకాలం పశ్చిమ జర్మనీలో జరుగుతున్న ప్రమాదాలే కారణమని పశ్చిమ జర్మనీలో దూడిగా తేలింది. ముఖ్యంగా గత కొన్ని వత్సరాలలో ఈ ప్రమాదాల సంఖ్య పెరగటము మూలముగా శిశు మరణాలు కూడా విపరీతంగా పెరిగాయి.

ఇలా జరగటం ఒక్క పశ్చిమ జర్మనీలోనే గాదు, అమెరికా, కెనడా, స్వీడెన్, స్విట్జర్లాండ్ మొదలయిన దేశాలలో ఇదే ధోరణి వ్యక్తంఅవుతూ వున్నది. అంటువ్యాధులకన్నా ఈ ప్రమాదాల పరిణామాల తీవ్రతరంగా వుంటాయని ఈ దేశాలన్నింటిలోనూ నిర్ధారణ చేశారు.

పిల్లలకు సంబంధించినంత వరకు రోడ్డు ప్రమాదాలే ఎక్కువగా అశాంతనీయ పరిణామాలకు దారి తీస్తాయి. ఇవిగాక విషాహారాలు కూడా మరణాలకే దారి తీస్తాయి. ఇళ్ళల్లో ఉండే నుందులు, ఇతర విషపదార్థాల వలన 90 శాతము మరణాలు సంభవిస్తాయి. 'గాసోలిన్' విషము ఫలితముగా ఇటీవలి రోజుల్లో చనిపోయిన పిల్లల సంఖ్య ఎక్కువే. పెద్ద వారి నిర్లక్ష్యమువల్లనే యీ విషాహార మరణాలు సంభవిస్తూ ఉంటాయని వైద్యులుకూడా ఘంటాపథంగా చెప్పారు. ఇళ్ళలో రకరకాల మందులుంటాయి. వాటిని అజాగ్రత్తగా ప్రవర్తిస్తూ ఉంచటము వలన చిన్న పిల్లలు తెలియకుండానే వాటిని తింటూ ఉంటారు. మరణాలకి ఇది దారి తీస్తుంది. సమయానికి తల్లితండ్రులు అక్కడ ఉండరు.

ఇలాంటి విషాహారమరణాలు నివారించవలసిన అవశ్యకతను పశ్చిమ జర్మనీ వైద్యులు బాగా గుర్తించారు. విషాహారము నోట్లోవేసికొన్న పెటనే ఒక గంటలోగా పాలు త్రాగిస్తే ఫలితాలు అంత ప్రమాదకరముగా ఉండవని ఒక డాక్టరు కథనము.

మొత్తము మీద, యీ అకాల శిశు మరణాలను నివారించటానికి కొత్త మార్గాలు కనిపెట్టాలి. ఇందుకు ప్రపంచ దేశాలన్నీ కలసి చేయవలసిన కృషి ఎంతయినా ఉంది. (యుపి.ఎస్)

రోదసీ యాత్రికుల వృద్ధాప్య సమస్య

మాస్కో, డిసెంబరు 27

(టాస్) దీర్ఘకాల రోదసీయాత్రలు చేయవలసి వచ్చేవారికి వృద్ధాప్యం రాకుండా మానవశరీరంలోని ప్రధాన వ్యాపారాలను ఆపేయ వర్చడం గాని, నిరోధించడంగాని చేయవచ్చునని సోవియటు విజ్ఞాన శాస్త్ర పరిషత్తు సభ్యులయిన నికొలాయ్ సిరోతిన్ "కాస్మోస్ వెస్టిక్" అనే పత్రికలో వ్రాశారు.

ఎన్నోసంవత్సరాలు పట్టే అంతర్గ్రహ రోదసీయాత్రలలో మానవులు విజయం సాధించగలిగేటట్లుగా వైద్యశాస్త్రం చేయాలి అనిఆయన వ్రాశారు. దీర్ఘకాల స్థబ్దత తరువాత శరీరాన్ని మళ్ళీ సజీవమొనర్చేపనిమీద గురించి శాస్త్రజ్ఞులు మొదట ఆలోచిస్తున్నారు. మనిషిశరీరాన్ని కొన్ని శతాబ్దాల పాటు నిస్తబ్ధ స్థితిలో "నిలవ" వుంచి ఆ తర్వాత దానికి తిరిగి ప్రాణం పోయలేక పోయినప్పటికీ ఆ విషయములో కొన్ని విజయాలు సాధింపబడ్డాయి. కృత్రిమ పద్ధతుల ద్వారా శరీరపు ఉష్ణోగ్రతను బాగా తగ్గించి వుంచే పద్ధతులను వైద్యశాస్త్రం ఉపయోగించుతోంది.

భూమిచుట్టూ తిరిగే రోదసి పరిశోధకసంస్థల నిర్మాణం

మాస్కో(టాస్), డిసెంబర్ 27

"కాస్మోస్ - 100" కృత్రిమ ఉపగ్రహం గురించి వ్యాఖ్యానిస్తూ "సోవియట్ స్కయా రొసియా" అనే పత్రిక, సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు అధ్యక్షులు ఎమ్. కెల్డిష్ చెప్పిన మాటలను జ్ఞాపకంచేసింది. ఆయనిలా అన్నారు: "త్వరలోనే, భూమిచుట్టూ తిరిగే రోదసీ పరిశోధక సంస్థలను నిర్మించవచ్చు. వాటిలో వివిధ రంగాలలో పనిచేసే శాస్త్రజ్ఞులు కూర్చుని పరిశోధనలు చేయవచ్చు" ఇంతవరకు అలాంటి రోదసీ పరిశోధక కేంద్రాలు లేవు. కాని, సోవియట్ యూనియన్ ఎగురవేసే కాస్మోస్ - ఉపగ్రహాలు దానికి ప్రాతిపదికలను వేస్తున్నాయి.

మొదటి ఉపగ్రహం ఎగురవేసిన నాటికీ, 100 వ ఉపగ్రహం ఎగురవేసిన నాటికీగల మధ్యకాలంలో రోదసీని మచ్చిక చేసుకోడంలో గొప్ప ప్రముఖతగల సంఘటనలు చాలా జరిగాయి. వాటిలో ఆండ్రియన్ నికొలాయేవ్, పోపొవిచ్ అనే నడువబడిన రోదసీ నౌకలలో జరిగిన సమష్టి ప్రయాణాలు, పేర్కొనదగినవి. వరుసైన అంచనాలు, యీ అసాధారణమైన ప్రయత్నాలను సాధ్యమయ్యేటట్లు చేశాయి. అని ఆ పత్రిక వ్రాసింది.

ఆంధ్ర విశ్వావసు నామ
పుష్య శుద్ధ పంచమి ప 1-44
శతభిషం రా 3-51
ఉ 8-58 మొ: 10-46 వరకు
శూన్య తిథి
(శాలివాహనశకము: 7-10-1887)
28-12-1965 మంగళ వారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

డిసెంబరు 1965 మంగళ వారం

రొడీషియా సమస్య

—(o)—

రొడీషియా సమస్య యింకను క్లిష్టమైన సమస్యగానే మిగిలియున్నది. రోజురోజుకు రొడీషియా సమస్య, రొడీషియాలోని అల్పసంఖ్యాక శ్వేతజాతి నాయకుడు ఇయాన్ స్మిత్ దురహంకారము కారణాన, మరింత క్లిష్టముగా, జటిలముగా గూడ తయారగుచున్నది. ఇయాన్ స్మిత్ నాయకత్వాన రొడీషియాలోని అల్పసంఖ్యాక శ్వేతజాతి వారు అక్కడి అధిక సంఖ్యాక ఆఫ్రికా ప్రజలమీద తమ పెత్తనాన్ని, అధికారాన్ని "స్వాతంత్ర్యము" పేరుతో ప్రకటించుకొన్న తరువాత నిజానికి బిటన్ ప్రభుత్వము స్వయముగా గట్టి చర్యలను వేటినీ తీసుకోనలేకపోయినది. బ్రిటిషు రాణి అధికారాన్ని ఇయాన్ స్మిత్ వర్గము ఆచరణలో యెదిరించి నప్పటికిని బిటన్ ప్రభుత్వము సమర్థవంతమైన చర్యలను తీసుకోనలేకపోయినది. రొడీషియాలోని ఇయాన్ స్మిత్ వర్గపు జాతి విచక్షణను, తలబిరుసుతనాన్ని, దురహంకారాన్ని అణచడములో బిటన్ ప్రభుత్వము మీనమేషాలు లెక్కించుచుండడము విచారకరమైన సంగతి.

ఆఫ్రికా సమైక్యతా సంస్థ తీర్మానము ప్రకారము ఆఫ్రికాలోని చాల దేశాలు యిప్పటికే బిటన్ వైఖరిపట్ల నిరసనగా బిటన్‌తో తమ దౌత్యసంబంధాలను తెంచి వేసుకొన్నవి. రొడీషియాలోని శ్వేతజాతివలన విధానానికి వ్యతిరేకముగా ఆఫ్రికా ప్రజలలో చెలరేగిన తీవ్రభావాలను ఆఫ్రికా సమైక్యతా సంస్థ తీర్మానము, ఆ తీర్మానానికి అనుగుణముగా ఆఫ్రికా రాజ్యాలు తీసుకొన్న చర్యలు ప్రతిబింబించుచున్నవని చెప్పవలెను. రొడీషియాలో ఇయాన్ స్మిత్ వర్గము సాగించుచున్న దమన నీతికి వ్యతిరేకముగా ఆఫ్రికా ప్రజల సమైక్య కంఠము నుండి వినవచ్చుచున్న నినాదాలను యిప్పటికైనను బిటన్ ప్రభుత్వము గమనించడము మంచిది. రొడీషియాలోని ఇయాన్ స్మిత్ వర్గపు పాలన వలన ప్రక్కను న్న జాంబియావంటి స్వతంత్ర ఆఫ్రికా దేశాల ప్రతిష్ఠకి గూడ భంగము కలుగుచున్నదని తెలియుచున్నది. జాంబియాలోని ముఖ్యమయిన డామును విధ్వంసము చేయగలమని యింతకు ముందే రొడీషియా ప్రభుత్వము బెదిరించినది. ఇయాన్ స్మిత్ ముఠా నుండి వచ్చిన యీ బెదరింపు కేవలము బెదిరింపుగానే పరిగణించడానికి వీలులేదు.

జాంబియాకు యెగుమతి చేసెడి బొగ్గు ధరను గూడ ఇయాన్ స్మిత్ ప్రభుత్వము విద్వేషముతో పెంచివేసినది. బొగ్గు ధరను పెంచడము వలన జాంబియా ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమయ్యేది ప్రమాదమున్నదని భావించబడుచున్నది. జాంబియాకు యికముందు బొగ్గు యెగుమతిని నిలిపివేయగలననిగూడ ఇయాన్ స్మిత్ ప్రకటించినాడు. ఈ ప్రకటనలను, బ్రిటన్ ప్రభుత్వపు మెత్తని వైఖరిని గమనించినప్పుడు రొడీషియాలోని శ్వేతజాతి అల్పసంఖ్యాకవర్గపు నాయకత్వముతో అంత సులభముగా దారికి వచ్చేది సూచనలు కనుపించడము లేదు. రొడీషియా ప్రభుత్వానికి వ్యతిరేకముగా వీలయినన్ని దిగ్బంధనాలను, ఆంక్షలను అమలు జరుపడము యీ రోజు అన్ని స్వతంత్ర దేశాల కర్తవ్యము. బ్రిటన్ ప్రభుత్వము గూడ, సకాలములో ప్రపంచ ప్రజల అభిప్రాయాలను గుర్తించి, ఇయాన్ స్మిత్ ముఠాను అణచడానికి, రొడీషియాలో అధిక సంఖ్యాక ప్రజల ఆఫ్రికన్ ప్రభుతంము యేర్పడడానికి గట్టి చర్యలను తీసుకోనవలసియుండును.

పేదలకు వస్త్రదానం

కుష్టు వ్రేగు సంఘం

నెల్లూరు, డిసెంబరు 27

నెల్లూరు కుష్టు ప్రేమసంఘం కార్యదర్శి (శ్రీ) అప్పల ఆంజనేయులు గుప్త సమాజసేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి అప్పల వెంకటలక్ష్మీదేవి నెల్లూరు పట్టణములోని పలు మూలలకు తిరిగి, చలిబాధచే చెట్ల కిందనూ, రోడ్లప్రక్కలలోను అలమటించే పలువురు కుంటి గుడ్డి, యితర అనాథులకు వందకొనుటకు పట్టాలు, కప్పుకొనటకు దుప్పట్లు పంచిపెట్టారు.

రెండు సంఘముల కార్యదర్శులు, శ్రీద వోలు శాస్త్రి మాత్యులు (శ్రీ) గుల్జారీలాల్ నందా ఢిల్లీ నగరమ్ములో చేసినఇటువంటి మహోన్నతకార్యాన్ని గూర్చి తెలియగానే వారు కూడా యీ కార్యమునకు పూనుకొన్నారు. (శ్రీ) నందాకు రెండుసంఘముల వారు అభినందనలు, శుభాకాంక్షలు తెలిగ్రాముల ద్వారా తెలిపారు.

ప్లాస్టిక్ తీగలద్వారా విద్యుచ్ఛక్తి ప్రవహించి ఒక బల్బును వెలిగించింది డాక్టర్ జాన్ హెచ్. లుపిన్స్కి మరి కొందరు అమెరికన్ శాస్త్రవేత్తలూ ప్లాస్టిక్‌ను కనిపెట్టారు.

ప్రాచీన భారతీయ వ్రాతపతి పునరుద్ధరణ

గత ఆగస్టు నెలలో దక్షిణ టర్కిమెనిస్థాన్‌లో ఒక గమనార్హమైన సంఘటన జరిగింది బైరమ్-అలీ అనే పట్టణానికి 8 కిలోమీటర్ల దూరంలో కొందరు రైతులు, తమ దారికి అడ్డుగావున్న ఒక ప్రాచీన కట్టడాన్ని తొలగిస్తూ వుండగా భూమిలో పాతిపెట్టబడిన ఒక ప్రాచీన మృణ్మయపాత్ర కనిపించింది. అందులో 4 రాతి బుద్ధ విగ్రహాలు (వాటిలో ఒకదానిపై బంగారు పూత పెట్టబడినది) అనేక సన్నాలిడ్ నాణాలు, పూసలు, ఏవో అక్షరాలు రాయబడిన పచ్చి ఇటుకలాంటి ఫలకమూ వున్నాయి.

అప్పుడు, అదృష్టవశాత్తూ ఆ చోటికి దగ్గరలోనే ఒక సోవియట్ పురావస్తు పరిశోధకబృందం పని చేస్తూంది. అందుచేత ఆ రైతులు అక్కడికి వెళ్ళి ఎ. గాన్యాలిన్ అనే పురావస్తు పరిశోధకుని పిలుచుకు వచ్చారు. పురావస్తు పరిశోధనలో నిపుణుడైన గాన్యాలిన్, ఆ వస్తువులను పరిశీలించి అది ఇటుకరాయి కాదని, శాసన పత్రాలు ఒకదానికొకటి అంటుకుని అలా అయిపోయాయని, వాటిమీద వున్న లిపి ఖరోష్ఠిలిపి అని తెలుసుకున్నారు. వాటి ప్రాముఖ్యతను ఆయన వెంటనే గుర్తించారు. లోగడ కారా-తెపెలో సోవియట్ పురావస్తు పరిశోధకులు ఇదే రకమైన లిపితోకూడిన చిన్న మృణ్మయ పాత్రముక్కలేగాని, తగినప్పుడు కొన్ని వందల శాసన పత్రాలు దొరికాయి విగ్రహాలను తాష్కెంట్ మ్యూజియంలోపెట్టి, ఆయన ఆ వాస్తవప్రతులను తీసుకుని పరాసరి లెనిన్‌గ్రాడ్‌కు వెళ్ళారు.

లెనిన్‌గ్రాడ్‌లోని పురావస్తు పరిశోధక పండితులంతా ఆసక్తితో గాన్యాలిన్ చుట్టూ మూగారు. కాని, రాయిలాగ ఒకదానికొకటి అతుక్కుపోయిన ఆ శాసనపత్రాలను చూసి నిరుత్సాహం చెందారు. ఆ అలాంటి వాటిని పునరుద్ధరించడంలో ఎంతో అనుభవమూ నైపుణ్యమూ గల గాలివా మకరిఖినా కూడ, వీటిని పునరుద్ధరించే పని చేబట్టడానికి విరాకరించారు

ఆ శాసనపత్రాలు, చేతితో తాకినప్పుడేగాక, మనం పీల్చి విడిచిపెట్టే గాలి సోకినాకూడా పొడుం పొడుం అయిపోతున్నాయి. అలాంటి శాసనపత్రాలను పునరుద్ధరించిన అనుభవం లెనిన్‌గ్రాడులో ఎవరికీ లేదు, వీటన్నిటి దృష్ట్యా ఈ సమస్యను పరిష్కరించడం అసాధ్యంలాగ నే కనిపించింది.

చాలా దీర్ఘమైన చర్చలు జరిపిన తరువాత కూడా ఇక లాభంలేదని, వాటిని ఒక పెట్టెలోపెట్టి భద్రపరచారు. కాని మర్నాడు మకరిఖినా మనస్సు వుండబట్టలేక ఆ పెట్టెను తెరచి చూశారు. వాటిని చూస్తే ఆమెకు భయం వేసింది. శతాబ్దాల తరబడి గాలితగల కుండా వుండి బైటికి తియగానే ఆ యదారి వేడిమికి ఎండిపోయి అక్షరాలు, లెనిన్‌గ్రాడ్ వాతావరణంలోని చెమ్మను పీల్చుకోసాగాయి. అందు మూలంగా పై పత్రాలు ఉబ్బి, లోపలనున్న పత్రాలపై ఒత్తిడి తెచ్చి వాటిని మన కళ్ళముందే నుగ్గు నుగ్గు చేస్తున్నాయి.

ఇక ఒక గంట కూడా వృథా చేయకూడదన్న చేస్తే ఈ అపూర్వ పురావస్తువులకు సంబంధించిన రహస్యాలను మనకు తెలుసుకోనే వాసనమై పోతుంది. అందుచేత మకరిఖినా చివరకు ఆ పని చేబట్టి, తమ పదేళ్ళ అనుభవాన్ని, విజ్ఞానాన్ని ఉపయోగించి వాటిని పునరుద్ధరించాలని నిశ్చయించుకున్నారు. ఏకబిగిని మూడు రోజులు ఆ పని మీదనే వున్నారు. ఆ శాసనపత్రాలకు రెండు వైపులా కూడా లిపివుండడం చేత వాటిని విడదీయడం చాలా కష్టమైపోయింది. అయినా అత్యంత సునిశితమైన దుర్బినిని ఉపయోగించి వాటిని జాగ్రత్తగా విడదీసి ఒక పత్రానికీ మరొక పత్రానికీ మధ్య వల్లని తెలిటిన్ కాగితాలను పెట్టుచుంటూ వచ్చారు. ముక్కలైపోయిన విభాగాలను ఎంతో శ్రమపడి ఒక వరుసక్రమంలో పెట్టారు.

ఇదివరలో ఆమె పునరుద్ధరించిన ప్రాచీన పత్రాలకూ దీనికి వ్యత్యాసం వున్నట్లు ఆమె తెలుసుకున్నారు. దీనిలో దస్తూరి వేరుగా వుంది. అంతేగాక ఈ పాత్ర ప్రతి అంచా శాసనపత్రాల మీదనే లేదు. కొన్ని కొండరాతిపెట్టె వెడలు కూడా వున్నాయి.

త్వరలోనే, మార్గరిటా వాకాల్యోవా- లిస్కోవస్కయా, అనే మరొక భారత విద్యార్థియన వేత్త కూడా వచ్చి ఆమెకు సహాయం చేయ వారంభించారు.

ఇంతవరకు 40 పేజీలు ఒక రూపములోకి తీసుకురాబడ్డాయి. వాటిలో వున్న విషయాన్నంతటి అని, బుద్ధుని ఉపదేశాలైన "ప్రతిమోక్ష సూత్రాలకు వ్యాఖ్యాన మని నిశ్చయమైంది. మహాయాన బౌద్ధానికి చెందిన "త్రిపిటక" సూత్రాలలో అది ఒక భాగము

ఈ పత్రానికి చాలా శాస్త్రీయ ప్రాముఖ్యత వుంది. ఇంతవరకు ఆ బౌద్ధ సూత్రాలు మనకు పాలీ భాషలోనే లభించాయి. కొద్ది సూత్రాలు మాత్రమే సంస్కృత భాషలో లభించాయి. దీనివిబట్టి ఆసూత్రాలమొదటి పాఠాంతరాలను నిరూపించవీలవుతుంది.

త్వరిత గతిని జరుగుతూన్న పునరుద్ధరణ కార్యక్రమాన్నిబట్టి ఈ పని 1966 ఆరంభానికి పూర్తి అవుతుందని చెప్పవచ్చు. అప్పటి నుంచి మార్గరిటా వారోల్యోవా- లిస్కోవస్కయా, ఆ పాత్ర ప్రతిని చదివి వివరించవారంభిస్తారు. ఇతర భారత విద్యార్థియన వేత్తలు కూడా ఆమెకుతోడ్పడవచ్చు. కాని దానిని పూర్తిగా వివరించి ధ్యయనం నియడానికి మరికొన్ని సంవత్సరాలు పట్టవచ్చు.

జీవిత చిత్రణ:

ముల్క్‌రాజ్ ఆనంద్

ప్రఖ్యాత భారతీయ నవలాకారులు అంతర్జాతీయ శాంతి బహుమతిగ్రహీత అయిన (శ్రీ) ముల్క్‌రాజ్ ఆనంద్ ఈ నెల తమ 60వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఎల్లప్పుడూ ఆనందంగానూ, హుషారుగానూ ఉండే ఈయనకు అప్పుడే 60 ఏళ్ళు నిండాయంటే నమ్మశక్యముగా ఉండదు.

(శ్రీ) ముల్క్‌రాజ్ ఆనంద్ 1905 డిసెంబర్ 12వ తేదీన ఒక సైనిక కుటుంబములో జన్మించారు. ఆయన తండ్రి లాల్ చంద్ ఆనంద్ సైన్యంలో పనిచేశారు. 30 ఏళ్ళ తరువాత ముల్క్‌రాజ్ ఆనంద్ నవలా రచయితగా గుర్తించబడ్డారు. ఆయన రచించిన మొదటినవల "అస్పృశ్యుడు" ప్రపంచ ఖ్యాతి సంపాదించింది.

ప్రజలతో సన్నిహిత సంబంధం కలిగిన భారతీయ అభ్యుదయ రచయితల ప్రతినిధిగా ముల్క్‌రాజ్ ఆనంద్ సోవియట్ ప్రజలు ఎరుగుదురు. ముల్క్‌రాజ్ నవలల్లోని పాత్రలు సౌఖ్యము కోసము, ఉన్నత ఆశయాలకోసము, ఉజ్వల భవిష్యత్తుకోసము అన్వేషించే సామాన్య భారతీయులు వారు మనకి ప్రియతములు.

19వ శతాబ్దపు 20వ శతాబ్దపు ఆరంభకాలపు ఉత్తమ నవలాకారులైన రవీంద్ర నాథ్‌టాగోర్, శరత్‌చటర్జీ ప్రేమ్‌చంద్ మొదలైన వారితో ఉన్న వాస్తవిక రచనా సంప్రదాయాన్నే ఆనంద్ అనుసరించారు. వారి సంప్రదాయాలతో కూడిన వాస్తవికరచనా పద్ధతులను మేళవించారు. అయినప్పటికీ కూడా, సోవియట్ సాహిత్య ప్రభావము, ప్రత్యేకించి గోర్కీరచనల ప్రభావము ఆయన మీద ఎక్కువగా పడింది. రష్యన్ మహారచయితగోర్కీ సృష్టించిన పాత్రలు నా మనస్సులో శాశ్వతముగా నిలచి పోయాయి అని (శ్రీ)ఆనంద్ ఒకసారి అన్నారు. గోర్కీ లాగనే ఆనంద్, సాంస్కృతిక విలువలను, పారమార్థిక సంపదలను సృష్టించే మానవుని కీర్తించారు. ఆనంద్ రచనలలో పరికల్పించిన ఒక సంపుటికి ఉపోద్ఘాతము రాస్తూ ప్రఖ్యాత సోవియట్ రచయిత అయిన నికొలాయ్ తిఖోనోవ్ ఇలా రాశారు. "నేటి జీవిత పరిణామాలవల్ల ఆనంద్ నవలల్లోనూ, కథలలోనూ కనబడే ప్రత్యేక దృక్పథము, జాగృతమైన విప్లవ చైతన్యం యొక్క తన ప్రజల జీవితాన్నిగురించి నిజాయితీతోనూ, పరిపూర్ణతతోనూ చేసే ఆలోచనయోగ్యమైనదే."

ఆయన తొలినవలలైన "అస్పృశ్యుడు" (1935) "కూలీ" (1936) అనే వాటితోనూ, ఆతరువాత రచించిన నవలల్లోనూకూడా తమ దేశపు సాంఘిక రాజకీయజీవితములో, జరుగుతూన్న ముఖ్య పరిణామాలను చిత్రించారు. వలసపీడనమూ, ఫ్యూడల్ విధానపు అవశేషాలనూ, సామాజికవాద విధానాన్ని వ్యతిరేకించడమనే విమర్శనాయక దృక్పథాన్ని కొనసాగిస్తూ ఈ రచయిత తమ మాతృదేశ సాంతంత్ర్యంకోసం ప్రాణాలర్పించిన లాల్ సింగ్ లాంటి దేశభక్తులను, మ కూల్ మెహ్రా నీలాంటి కవులనూ సృష్టించారు ("వీరుని మరణం") "దేగలు, పావురాలు" అనే కథలో భారతీయ వాణిజ్యదారుడైన ఘులామ్ ముస్తాఫా ఇలా అంటాడు: "ప్రతిదీలో ఒకనునిషి మరొక మనిషిని చంపితే వాడు ఖూనీకోరు, న్యాయస్థానంలో వానిని విచారించి, ఉరితీస్తారు. ఒక ప్రభుత్వం, మరొక ప్రభుత్వంమీద యుద్ధంచేసి జనాన్ని చంపితే దానినెవరూ కోర్టుకు ఎక్కించి విచారణ జరపరు".

శాంతిని బలపర్చాలని ఈ నవలా కారుడు అనేక వ్యాసాలలోనూ, ఉపన్యాసాలలోనూ, విజ్ఞప్తి చేశారు. ఫాసిస్టు వ్యతిరేక యుద్ధభారాన్ని ఎక్కువగామోసిన సోవియట్ ప్రజలకవి బాగా అర్థమవుతాయి. ఒకసారి "బాస్‌రోడ్స్" అనే పత్రికద్వారా తమ దేశ ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో శాంతి కూడ అంతే అవసరం అని చెప్పారు.

ఆనంద్, సోవియట్‌దేశానికి నిజమైన మిత్రులని సోవియట్ ప్రజలకు తెలుసు. ఆయన రచి చిర చాలా నవలల్లోనూ, కథలల్లోనూ సౌఖ్యప్రదమైన జీవితానికీ, శాంతికీ, ప్రజాస్వామ్యానికీ చిహ్నంగా సోవియట్ దేశపు ప్రతిబింబం కనబడుతుంది. ఆనంద్, సోవియటుదేశాన్ని చాలాసార్లు సందర్శించారు. 1951 లో నెలకొల్పబడిన భారత-సోవియట్ సాంస్కృతిక సంఘ స్థాపకులలో ఆయన ఒకరు.

ఆనంద్ దృష్టిలో సోవియటు ప్రజల ఉత్సాహానికి కారణం "సోవియటు కార్మికులు తమ శ్రమకూ, ధనిమం పుత్తకూ తామేయజమానులుగా వడం.

ఆనంద్‌పట్ల సోవియటు ప్రజలకుకూడ అదేమాదిరి హృదయపూర్వక సానుభూతివుంది. వారాయనను ఎంతో గౌరవిస్తారు. శాంతికోసం, అభ్యుదయంకోసం ఆయన కొనసాగించే కార్యకలాపాలను అభినందిస్తారు.

ఆనంద్ రచించిన "కూలీ" "రెండు ఆకులు ఒక మొగ్గ" "గొప్ప హృదయం" "ఏడు వేసవులు" "ఉదయం" "గౌరి"అనే నవలలు, కథలు, రష్యన్ భాషలోకి అనువదింపబడ్డాయి.

అయిన నవలలు,కథలు సోవియటు దేశములో 80 వేలు, 50 వేలు, లక్షా 15 వేలు, లక్షా 50 వేలు ప్రతులు చొప్పున అమ్ముడుపోయాయి. "రెండాకులు, ఒక మొగ్గ" అనే నవల రెండు లక్షల ప్రతులు అమ్ముడు పోయింది.

ఆనంద్ రచనల పట్ల సోవియటు దేశ లో చాలా గొప్ప ఆసక్తి వుంది. వివిధ వయస్సులకు చెందిన లక్షలాది పాఠకులు ఆయనరచనలను చదవడమే గాక, కొంతమంది విద్యార్థులు తమ డిప్లొమాలకోసం వాసే ప్రత్యేక వ్యాసాలకు ఆయన నవలలకు ఒక చర్చనీయాంశంగా ఎన్నుకుంటున్నారు కూడ.

ఆనంద్ రచించిన నృత్య నాట్య కథ రచనలపై సోవియటు రచయితలు వ్రాసిన వ్యాసాలు. "సోవియటు లిటరేచర్" సోవియటు ఓరియంటు స్టడీస్ "ఆసియా అండ్ ఆఫ్రికా టుడే" "ఫారిన్ లిటరేచర్" మొదలయిన సోవియటు పత్రికలలో ప్రచురించబడుతున్నాయి.

మా ప్రియమయిన మిత్రులు, అద్భుతమైన వ్యక్తి, రచయిత అయిన (శ్రీ) ముల్క్‌రాజ్ ఆనంద్ నూరేళ్ళు జీవించి, మానవజాతి మేలు కోసం ఇంకా యెక్కువ కృషి జరపాలని ఆశాంక్షిస్తున్నాము,

రాష్ట్ర ప్రగతికి ఆశాలేఖం:

హిందుస్తాన్ మెషిన్ టూల్స్ 5వ యూనిట్

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిచే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, డిసెం 27

హిందుస్తాన్ మెషిన్ టూల్స్ కర్మాగారపు 5వ యంత్ర విభాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా నేటి ఉదయం జరిగిన సభలో యీ ప్రారంభోత్సవం అతిరమణీయమైన యాంత్రిక వైభవం సూచించుతూ ఆకర్షకంగా సాగింది.

ఈ యంత్ర విభాగపు నిర్మాణానికి 7.75 కోట్లరూపాయలు ఖర్చయింది. కేంద్రప్రభుత్వ రంగం లోని ఈ కర్మాగారవిభాగాన్ని ఇచ్చట ఏర్పరచినందుకు ముఖ్యమంత్రి తమసంతోషాన్ని వెలిబుచ్చుతూ, ముందుకూడా ఇట్టి కర్మాగారాలు మరికొన్ని మన రాష్ట్రంలో అవతరిస్తాయన్న ఆశాభావాన్ని కూడా వెలిబుచ్చారు.

ఈ కర్మాగార నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 900ఎకరాలను ఉచితంగా ఇచ్చింది. 1964, జులై 26 న కర్మాగార మేనేజింగ్ డైరెక్టర్ శంకు స్థాపనచేశారు. ఫ్యాక్టరీ భవనాలు 22,740 చదరపు మీటర్లస్థలాన్ని ఆక్రమిస్తాయి. ఈ నిర్మాణం పన్నెండు మాసాలలో పూర్తయింది యంత్రాగారం విదేశీసహాయంలేకుండా, భారతీయులే నిర్మించారు.

ఈ కార్మాగారంలో మూడు వేల మంది కార్మికులు పనిచేస్తారు. సాలుకు 5 కోట్ల రూపాయల యంత్ర పరికరాలు ఉత్పత్తిఅవుతాయి. రెండవ దశనిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ఉత్పత్తి రెట్టింపుఅవుతుంది. అప్పుడు పనిచేసే కార్మికులసంఖ్య ఆరు వేలకు పెరుగుతుంది. ఉత్పత్తిఅయ్యే పరుకు విలువ పది కోట్ల రూపాయలుంటుంది.

ప్రారంభోత్సవాన్ని జరుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఈ కర్మాగార నిర్మాణం, తొలిమండి చురుకుగా సాగుతున్నదన్నారు, దాని శాఖలు పలురాష్ట్రాలలో ప్రాకుతున్నాయి. దాని యంత్రాలాగాలన్నీ దేశంలోని వనరులవల్లనే కూర్చబడ్డాయనీ, ఇదొక మహాకార్యస్థాపనగా పరిగణించవచ్చునిఅన్నారు.

అత్యవసర పరిస్థితులలో దేశములోని వనరులతో పని జరుపుకోవాలని, ఇందుకు హిందుస్తాన్ మెషిన్‌టూల్స్ కర్మాగారం సాయపడగలదనీ ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తూ ప్రసంగించిన (శ్రీ) పాటిల్ ఈ కర్మాగారం గణనీయమైన ఉత్పత్తి లక్ష్యాలను, లాభాలను ఆర్జించినందున ఇవి కాలక్రమేణా పెరుగుతున్నాయన్నారు గత సంవత్సరం లోగడ ఎన్నడూ సంపాదించనంత లాభాన్ని ఆర్జించినదనీ యిందులో అధిక భాగాన్ని తిరిగి ఫ్యాక్టరీ ఉత్పత్తి విస్తరణకే పెట్టుబడి పెట్టడం జరిగిందనీ (శ్రీ) పాటిల్ చెప్పారు.

ఈ సంవత్సరం పరిస్థితులు అంత చక్కగా లేవన్నారు. ఆర్థిక వనరులు తగ్గాయనీ, విదేశీ మారక ద్రవ్యము కొరవడినందున యీ యంత్రోత్పత్తులు కొనుగోలును ప్రభుత్వంతగ్గించినందున పారిశ్రామికమార్కెట్ మందకొడిగా వున్నదనీ (శ్రీ) పాటిల్ అన్నారు. దీనికితోడు ధరల పెరుగుదలవల్ల కార్మికులు అధిక వేతనాలుకోరుతున్నారనీ, దీనికితోడు ప్రభుత్వ అధిక పన్నులు, అధిక దిగుమతి సుంకాలు పరిస్థితిని మరింత విషమంగా తయారుచేస్తున్నాయని అందుచేత 1966-67వ సంవత్సరం ఈ పరిశ్రమకు గడ్డుకాలమని (శ్రీ) పాటిల్ వివరించారు.

హిందుస్తాన్ మెషిన్ టూల్స్‌సంస్థ అధ్యక్షులు (శ్రీ) మాథుర్ అధ్యక్షత వహించారు.

లండన్‌లో భారతీయ సంస్కృతి కేంద్రం

ఏర్పాటుకు లార్డు బాక్‌వే, (శ్రీ) డి. వి. తహమాన్కర్ ల కృషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27

భారత ప్రభుత్వ ఆహ్వానముపై లేబర్ పార్టీ పార్లమెంటు సభ్యుడు లార్డు బాక్‌వే న్యూఢిల్లీకి వచ్చారు వారి వెంట భారతీయ పత్రికా రచయిత (శ్రీ) డి వి. తహమాన్కర్ కూడా వచ్చారు. భారతీయ కళలనూ, తత్వశాస్త్రాలనూ ప్రోత్సహించే భారతీయ సంస్కృతీ కేంద్రాన్ని లండన్ లో ఏర్పాటు చెయ్యాలని వీరిద్దరూ యత్నిస్తున్నారు.

లోకమాన్య తిలక్ జీవిత చరిత్రను వ్రాసిన రచయిత (శ్రీ) తహమాన్కర్ లండన్‌లో తిలక్ స్మారక ధర్మసంస్థ ఏర్పాటుకు వారు చాలా సహాయపడి వారు ఈ ధర్మసంస్థకు లార్డు బాక్‌వే అధ్యక్షుడు. లండన్‌లో తిలక్ నివసించిన గృహాన్ని ఈధర్మసంస్థ కొనని అందులో విద్యార్థి వసతి గృహాన్ని ఏర్పాటు చేసినది.

లండన్‌లో నిర్మించదలచిన తిలక్ భవనానికి సమూనా తయారైనది. భారతీయులు కొంత సొమ్ము విరాళముగా ఇచ్చారు. మిగతా సొమ్ము బ్రిటన్‌లో విరాళముగా సంతరించారు.

రామారెడ్డి గ్రామములో కుటుంబనియంత్రణ సప్తాహం

కామారెడ్డి, డిసెం 27

పంచాయత్ సమితి కామారెడ్డిలోని రామారెడ్డి గ్రామంలో కుటుంబనియంత్రణ మహోత్సవం డిప్యూటీ కలెక్టర్ (శ్రీ) సి గణేష్

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు హైద్రాబాదు

ఫోన్ నెం. 42282

హైదాబాదు, డిసెంబరు 27

మిర్చి పెద్దది	170	280	320
కందులు పె॥		76	80
కందులు చి॥		75	76
పెసర్లు		90	92
మినుములు		76	80
శనగలు		130	140
ఉలవలు		62	65
నెల్లం		40	55
చింతపండు		150	270
ఉల్లిగడ్డ		23	32
కైదలు		69	70
పర్భతీగోధుమలు		135	150
ఎర్రగోధుమలు		115	120
తుక్కగోధుమలు		115	120
కుసుమలు		103	106
నువ్వులు		165	205
ఆముదాలు		105	110
వత్తిగింజలు		68	70
పెద్దకందిపప్పు		111	115
చిన్నకందిపప్పు		100	104
మినుపపప్పు		95	104
పెసరపప్పు		117	119
శెనగపప్పు		100	112
ధనియాలు		180	214
ఎల్లిపాయ		45	55
పప్పుగోలా		100	138
పప్పుగాడి		100	114
వేరుశనగపప్పు		128	132
వేరుశనగకాయ		110	115
జన్నిగోధుమలు		140	150

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥ రముల అనుభవముగల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) మగవాండ్లు గాని ఆడవాండ్లు గాని గుప్తరోగముగలవారు మొదటిదినమే వచ్చి డాక్టరు గారిని సంప్రదించి మొదటిదినమే వచ్చి సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు లక్షలరోగులకు బాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన, మరియు పెద్ద వయస్సులో అలవాటనవల్లనైన, మరియు వివిధములవల్లనైన అలవాటనము తగ్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుండుటకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క అలవాటన, జ్ఞాపకశక్తిలేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక అలవాటన ఉన్నయెడల, మూత్రము యొక్క పరోగమైన, పైల్స్, దమ్ము వివిధమైన మీకు సంకోచములేకుండ బాగుగా చేయబడును. నరముల అలవాటన లిబిలిమివన్‌లతో చేయబడును ఒకే రోజు బాగుగా చేయబడును.

సంప్రదింపు సమయము :- ఉ॥ గం. 8-00 నుండి 1-00 వరకు
సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

అజీజియా హోటల్ వెనుక సందులో, బాంబల్లి చమన్ హైదాబాద్



హైదాబాద్-ఎ

బుధవారం డిసెంబర్ 29

406.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, వార్త ప్రసారము వివరణ 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలిత సంగీతం, 7-30 వి.ని పద్మ: వీణ, 7-45 శరణీ రాణి: సరోజ్, 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, (భక్తి పాటలు), 8-30 వి.ని.పద్మ:వీణ, 9-00 ప్రసారసమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు(ఉర్దూ), 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళాసమాజం స్త్రీల కార్యక్రమము దేశభక్తి గేయము ఎవరిది తప్పు? పక్షపాతాభినయం పెద్దక్కయ్య టాటా ముంతీ, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ లోకలకు, 2-10 ఉ-వా, 2-20 రసూల్‌బాయ్, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 5-50 పద్యపఠనము, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు(ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 దీక్ష, దరలు, 7-30 హైదాబాదు వివరి, 8-55 టూ విక్ ఫర్ టు డే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 10-30 అం-వా, 10-35 హైదాబాద్ వివరి, 11-00 ప్రసార సమాప్తి.

హైదాబాదు-బి

43.02 మీ, (7140 కిలో సై)

(హైదాబాద్ మాత్రమే)

11.45 గానసుధ, రాధ, జయలక్ష్మి తెంపై వైద్యనాథభాగవతర్, పళని విజయలక్ష్మి, 12-05 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 హైదాబాద్ ఎ వరి, 2-00 వి.ని. పద్మ:వీణ, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదాబాద్ ఎవరి, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వరి, 7-30 సంగీతోత్సవం, (మద్రాసు నుండి రిలే). 9-15 ఫోకస్, 9-30 హైదరాబాద్ ఎ వరి, 9-50 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, సుప్రభాతం తిరుప్పావై, సప్తపది ప్రసార విశేషాలు. 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: (హైదరాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వరి, 7-30 సంగీతశకలం, 7-45 వయొలిన్: నిలయ విద్వాంసులు, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వరి. 9-0[illegible] ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళాసమాజం (హైదరాబాదు నుండి రిలే) 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాణీ వరదాన సూచన ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 హైదరాబాద్ వరి, 6-00 అం-వా, 6-05 పద్య పఠనము, 6-15 ప్రాంతీయవార్తలు, 6-25 ప్రస్తుతాంశం, (హైదరాబాద్ నుండి రిలే). 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, (హైదరాబాదు నుండి రిలే). 7-30 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 8-55 టూవిక్ ఫర్‌టుడే, 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామసంగీతము. 9-30 ప్రకటింపబడును, 9-45 సంగీతోత్సవం, (మద్రాసు నుండి రిలే). 11-55 అం-వా, 12-00 ప్రసార సమాప్తి.

పెద్దపల్లిలో ధాన్యం సిండికేట్ ఏర్పాటు

నాల్గు లక్షల పెట్టుబడితో ఆహార రంగంలో సప్లయి కృషికై పూనిక

కరీంనగరం, డిసెంబరు 27

కరీంనగరం జిల్లా పెద్దపల్లి గ్రామములో 20వ తేదీన శ్రీ శంకర్‌లాల్ జాలోటియా భవనములో పెద్దపల్లి ధాన్యం సిండికేటును ప్రారంభించుచు శ్రీ తహశీల్‌దార్ శ్రీ సకారాం జోషిని వెలిగించారు, తదుపరి శ్రీ శేఠ్ శంకర్‌లాల్ అతల్ అధ్యక్షత సభ జరుపబడింది.

గ్రామ సర్పంచ్ శ్రీ విరమణయ్య మాట్లాడుతూ సిండికేట్ ఉద్దేశాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సంక్షేమ సంఘం జిల్లాకమిటీ ఉపాధ్యక్షులు శ్రీ డి. రంగారావు ఉపన్యసిస్తూ సిండికేట్ ప్రజలకు సంబంధించినదనీ. నేటి క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఆహారధాన్యాలు సులభముగా సప్లయ్ చేయుటకు సిండికేటు కమిటీ, ప్రభుత్వము అర శతకృషి జరుపవలెనని ఉద్బోధించారు.

తహశీల్‌దార్ శ్రీ సకారాం మాట్లాడుతూ ప్రజల అవసరాలను ప్రభుత్వపు విధానమును దృష్టిలో యుంచుకొని సిండికేట్ నడిపినచో ప్రభుత్వం సంపూర్ణముగా తోడ్పడ గలదని ఉద్బోధించారు.

సభా అధ్యక్షులు శ్రీ రతన్‌లాల్ మాట్లాడుతూ 4 లక్షల రూపాయలతో సిండికేట్ వ్యాపారం జరుపబడునని. ప్రజలకు ఆహార కొరత తీర్చుటలో దీని ముఖ్యోద్దేశమనీ దీని విజయవంతం కావించడానికి సహకరించాలని అన్నారు.

రక్షణనిధికి మహిళా కళాశాల వారిచే [illegible] వేలు విరాళం

హైదరాబాదు, డిసెం 27

హైదరాబాద్ విశ్వ విద్యాలయ మహిళా కళాశాలలో ఈనెల 23వ తేదీన జరిగి విద్యార్థి యూనియన్ సమావేశంలో ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టరు డి. యస్. రెడ్డికి కళాశాల విద్యార్థి సంఘాధ్యక్షురాలు కుమారి జయదేవి పదివేల రూపాయల చెక్కు పోకడానికి అందజేసింది. కళాశాల సిబ్బంది విద్యార్థులు కలిసి జాతీయ రక్షణనిధికి విరాళముగా ఇచ్చిన ద్రవ్యమిది. ఇదికాక 422 రూపాయలు వసూలుచేసి ఇంతకు పూర్వమే అధికారులకు పంపబడింది.

కళాశాల వారిచ్చిన ఈ విరాళానికి వారికృతజ్ఞతలు తెలుపుతూ, ఈ విరాళం యింతకంటే తక్కువగా ఉండివస్తుటకీలేదు విద్యార్థులు వ్యక్తిగతంగా వారము నకు ఒకపూట భోజనం మాని చేసిన త్యాగానికంటె ఇంతా మొత్తం గా సంతోషించి యుండెడి వారమని అయన అన్నారు.

యూనియన్ కార్యదర్శిణి కుమారి ముబీన్ వందన సమర్పణం చేసింది.

భారతీయ నృత్యంపట్ల బ్రిటన్‌లో ఆసక్తి

ఆచార్య కృష్ణారావుదంపతులకు ఆహ్వానాలు

లండన్, డిసెంబరు 27

భారతీయ నృత్యంలో శిక్షణ ఇచ్చే ఇద్దరు ఉపాధ్యాయులు బ్రిటన్‌లో ప్రదర్శనలిస్తున్నారు. భారతీయనృత్యం గురించి ఉపన్యాసాలిస్తున్నారు.

ఆసియాసంగీతమండలి ఆహ్వానంపై బెంగుళూరు నివాసి ఆచార్య యు. యస్. కృష్ణారావు, వారిభార్య బ్రిటన్‌లో పర్యటించి భారతీయ నృత్య ప్రదర్శనలిస్తున్నారు. ఆసియా సంగీత మండలి వ్యవస్థాపక డైరెక్టరు శ్రీ ఆయనదేవ అంగాడి ఇట్లా చెప్పారు. "ఇవరిలో ఉపన్యాస ప్రదర్శన నిర్వహించవలసినదిగా ఆచార్య కృష్ణారావుకూ, వారి భార్యకూ రాయల్ కాలేజ్ స్కూల్ డైరెక్టరు శ్రీ ఆర్వాల్డు హాస్కెల్ కోరినారు. వారి సహాయం పొందాలని అర్థిస్తు ఎడ్యుకేషనల్ ట్రస్టు ప్రధానోపాధ్యాయిని, కొలనృత్య కళాకారిణి చెరైల్ గ్రీ కూడా అభిలషిస్తున్నారు."

ఈ భారతీయ నృత్య కళాకారుల కార్యక్రమాన్ని కొత్త సంవత్సరంలో ప్రసారం చెయ్యాలనివిని సంకల్పించినది.

అదనపు శిస్తుకై డిమాండ్లు, రసీదులు

రైతులకు స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ లచ్చన్న సలహా

హైదరాబాదు, డిసెం 27

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి అధిక భూమి పన్ను చట్టంపై హైకోర్టు వారిచ్చిన తీర్పును సుప్రీం కోర్టు వారు ఎప్పుడు పార్టీగా అవుచేసినట్లు ఉత్తరువిచ్చారని నిన్నటి దినం ఇచ్చట రైతులకు తెలియజేశారు.

కాని సుప్రీం కోర్టు వారు అదనపు పన్ను వసూలుకు ప్రత్యేక రసీదులివ్వాలని, ప్రత్యేక లెక్కలుతయారుచెయ్యాలని కూడా ఉన్నారు విచ్చారని ఆయన అన్నారు.

ఈ వేళ ప్రభుత్వం అదనపు పన్ను వసూలు చేయదలచిన రైతులు ప్రత్యేక డిమాండ్లు, ప్రత్యేక రసీదులు రెవెన్యూ అధికారుల నుండి కోరాలని ఆయన సలహా యిచ్చారు. అట్లు ప్రత్యేక డిమాండ్లు రసీదులు కోరనియెడల ఈ అదనపు పన్ను రైతులు ఇచ్చినట్లుగా చెల్లించినట్లవుతుందని, ఒకవేళ సుప్రీం కోర్టు వారు హైకోర్టుతీర్పుపై రాష్ట్ర ప్రభుత్వపు అప్పీలు కోసి వేసిన రైతులు చెల్లించిన అదనపు పన్ను వాపసు తీసికొనుటకువీలుండదని ఆయనఅన్నారు.

తజకిస్తాన్‌లో పత్తిపంట

మాస్కో, డిసెం 27

మధ్యఆసియా రిపబ్లిక్ అయిన తజకిస్తాన్‌లో పత్తిపంట ప్రణాళికా లక్ష్యాలను పూర్తిచేసింది. 5 లక్షల 45 వేల టన్నులకు పైగా మొదటిరకము పత్తి ప్రభుత్వానికి అమ్మడం జరిగింది. ఈరాష్ట్రం సోవియట్ దేశంలో రెండో పెద్దరకం పత్తిని పండిస్తుంది. ఈఏడు యీరకం పత్తి 2 లక్షల టన్నులు పండించబడింది.

ఈయేడు పంటబాగా పండటం మూలముగా ప్రభుత్వ పత్తి ప్రోగ్యారుమెంటు పథకం, గత సంవత్సరము కంటె రెండు వారాలు ముందుగానే వెర వేర్పడానికి వీలయింది.

సమష్టి క్షేత్రాలూ, ప్రభుత్వ క్షేత్రాలూ కలిసి యీ సంవత్సరం, అదనముగా 80 వేలటన్నుల పత్తిని పండించడానికి నిర్ణయించాయి.

1970 నాటికి తజకిస్తాన్ రాష్ట్రం 6 లక్షల 50 వేల టన్నులపత్తి నిఉత్పత్తి చేస్తుంది.

ఇండియాలో అధిక ఆహారోత్పత్తికి 'ఆక్స్‌ఫామ్' సహాయం

మైసూరు రాష్ట్రంలో రు. 18.35 లక్షల కార్యక్రమం

ఆక్స్‌ఫర్డు, డిసెం 27

మైసూరు రాష్ట్రంలో సత్వర అధిక ఆహారోత్పత్తి రు. 18 35 లక్షల కార్యక్రమాని ఆక్స్‌ఫర్డు కామబాధితుల సహాయ సంఘం ప్రారంభించినది. ఈ కార్యక్రమం ప్రకారం ఇండియాకు వెంటనే 1,650 టన్నుల రసాయనిక ఎరువులను ఓడలో పంపిస్తారు.

85 రోజులలో కోతకు సిద్ధమయ్యే మొక్కజొన్న పంటను మైసూరు రాష్ట్రములోని పదివేల ఎకరాలలో వేస్తారు. "ఆక్సఫాం" కార్యనిర్వాహక అధ్యక్ష పదవి నుంచి విరమించుకున్న కానన్ థియోడార్ ఈ వివరాలను ప్రకటించినారు.

ఈ కార్యక్రమం ప్రకారం అమోనియం సల్ఫేట్, సూపర్ ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులను నౌకలలో ఇండియాకుపంపడం ప్రారంభమైనది. మరో 8,650 టన్నుల ఎరువులను అతరువాత పంపిస్తా[illegible]

నేడే చూడండి:

దీపక్ సెలెక్టు

హైదరాబాద్ లో ల్లారం

ఆటలు 2-45, 6-00, 9-30

తా: ఎన్. టి. రామారావు, దేవిక, శాంతారావు, రంగారావు.

4వ సంయుక్త వారం

అసమాన హాస్యాతిరేకంతో నిండిన గాథా చిత్రం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్ట్‌మన్ కలర్)

(పరోక్షజనులకు మాత్రమే)

తా: పంచా, మనోజ్, మెహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్ బోస్, మదన్‌పురి, హెలెన్.

దర్శకత్వం: రాజానవాతే | సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

రీగల్ బారంగాబాద్ | రమేష్ నిజామాబాద్

— విజయ రిలీజ్

ఆలరింపజేయు సన్నివేశాలు-
కడుపుబ్బజేయు సంఘటనలు-
కనువిందైన నృత్యవిలాసాలు-
కిక్కిరిసిన ప్రేక్షకుల ఆనందోత్సాహాలతో చలనచిత్ర రంగంలోని అఖండ వినోదచిత్రంగా పొగడుతున్నారు!

ఆనంద్ గౌరి ఫిల్మ్స్ సమర్పించు పద్మిని పిక్చర్స్:

కథానాయకుడు కథ

(ఈస్ట్‌మన్ కలర్) (తెలుగు)

దర్శకత్వం: బి. ఆర్. పంతులు

సంగీతం: కోదండపాణి

తా॥ యం. జి. రామచంద్రన్, నంబియార్, అందాల నాట్యతార జయలలిత, యల్. విజయలక్ష్మి.

అశోక్ హైదరాబాద్ | అజంతి సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్ - వరంగల్

-పూర్ణా రిలీజ్

నేటి నుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30 కు

ప్రత్యేక ఆటలు:

విజయసింహ

తా: శాంతారావు, రాజశ్రీ, రాజనాల.

కమల్ - చాదర్‌ఘాట్, హైదరాబాద్

నేటి రాత్రి

రాజశ్రీ ప్రొడక్షన్స్:

జయంమనదే

(కొత్తప్రింటు) (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు, జానకి.

దర్శకత్వం: టి. వి. ప్రకాశరావు

సంగీతం: ఘంటసాల

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

4వ సంయుక్త వారం

స్వాతంత్ర్య పరిరక్షణలో నిమగ్నులైన భారత సైనికుల గాథా చిత్రం

చేతన్ ఆనంద్ వారి:

హకీఖత్

(రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం)

తా॥ బల్‌రాజ్ సహాని, ధర్మేంద్ర, జయంత్, విజయ్‌ఆనంద్, చాంద్ ఉస్మాని, నూతన నటి ప్రియ.

దర్శకత్వం: చేతన్ ఆనంద్ | సంగీతం: మదన్ మోహన్

రాయల్ హైదరాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్

రోజు 3ఆటలు: 2-45, 6-00, 9-30

8వ సంయుక్త వారం

శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్:

శ్రీ సింహాచల క్షేత్ర మహిమ (తెలుగు)

(వరాహనరసింహ స్వామి మాహాత్మ్యం)

రీగల్ - ఖైరతాబాద్

ఆటలు: 6-00, 9-30

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

-ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

30 వ సంయుక్త వారం



ఆటలు: 2-00, 6-00, 9-45.

సాదియా లిబర్టీ విజయ బారంగాబాద్ వాండేడ్ హన్మకొండ -మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

16వ సంయుక్త వారం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు | సంగీతం: కె. వి. మహదేవన్ | పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

తా॥ నూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి.

తాజ్‌మహల్ - మల్లేపల్లి

ఆటలు: 6-00, 9-30

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

8వ ఆఖరి వారం

అంజలీదేవి సమర్పించు చిన్నీ బ్రదర్స్ వారి:

* సతీ సక్కుబాయి *

తా॥ అంజలీదేవి, రంగారావు, శాంతారావు, కృష్ణకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

31-12-65 నుండి: రాహత్‌మహల్ - ముషీరాబాద్

నేటి రాత్రి | నేటి రాత్రి

చిత్రాలయాస్ శ్రీధర్ వారి:

దిల్-ఏక్-మందిర్

(కొత్త బాణీ)

ఆషాటాకీస్ - పాతబస్తీ, హైదరాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30



మానవుడు ఎక్కువకాలం జీవిస్తాడు

ప్రజల ఆరోగ్యము ఎలావున్నదీ తెల్పేది వారి ఆయుర్దాయం, ప్రతి మనిషియొక్క ఆయుర్దాయం అనేక పరిస్థితులమీద ఆధారపడివుంటుంది, మొత్తం జనాభాకంతకూ అనేక ప్రత్యేక లక్షణాలుకావు, జనాభాయొక్క సగటు ఆయుర్దాయాన్ని లెక్కగట్టేటప్పుడీ వ్యక్తిగత కారణాలు ఒకదానితో ఒకటి రద్దయిపోయి, మొత్తము జనాభాకంతకూ ప్రత్యేక లక్షణం ఏమిటో అది పరిణింపబడుతుంది.

మానవుని సగటు ఆయుర్దాయం అన్నప్పుడు చాలా మందికి దాన్ని గురించి ఒకవొరపాటు భావము వుంటుంది. అది ఇప్పుడు బ్రతికివున్నవారి సగటు వయస్సు అని కొందరనుకుంటారు. చనిపోయిన వారి సగటువయస్సు అని మరికొందరు భావిస్తారు. నిజానికిది ఆ రెండూ కాదు.

నేడు సోవియట్ యూనియన్‌లో జనాభాయొక్క సగటువయస్సు 90 సంవత్సరాలు దాని అర్థము ఆదేశములో సగటు ఆయుర్దాయము అంతే అనికాదు. పిల్లలూ, యువకులూ ఎక్కువమంది వుంటే ఆదేశములో సగటువయస్సు తక్కువగా వుండి, యువకులు కొద్దిమందేవుంటే సగటు వయస్సు ఎక్కువగా వుంటుంది. అలాగే మరణించినవారి సగటువయస్సు కూడా మనిషి ఆయుర్దాయాన్ని గురించి తెలియజేయదు.

సగటు ఆయుర్దాయ మనేది ఒక్కొక్క సంవత్సరం, ఒక్కొక్క వయస్సుకు చెందినవారు ఎంతమంది మరణిస్తున్నారు, అదే వయస్సులకు చెందినవారు ఎంతమంది జీవించివున్నారు తెల్పేసంఖ్యల నిష్పత్తిని బట్టి నిర్ణయింపబడుతుంది. ఉదాహరణకు 1959 లో సోవియట్ దేశములో, 50-54 సంవత్సరాలమధ్య వయస్సుగలవారు 1 కోటి 4 లక్షలమంది వున్నారు 1958-59 సంవత్సరములో వారిలో 80 వేలమంది మరణించారు. అంటే ఆ సంవత్సరము అవయస్సు మధ్యనున్నవారు వెయ్యికి 8 మంది చొప్పున మరణించారన్నమాట. ఆవిధముగా ప్రతి వయస్సులోనూ అలాంటి లెక్కలు తీయబడతాయి. వాటి సహాయంతో సగటు ఆయుర్దాయము లెక్కగట్టబడుతుంది.

సోవియటు దేశములో సగటు అయుర్దాయం పెరిగిందనే విషయం జగద్విదితమే.

ఈక్రింది అంకెలు చూస్తే అది ఎలా పెరుగుతూ వచ్చినదీ బోధపడుతుంది.

సంవత్సరం	సగటుఆయుర్దాయం
1896-1897	32
1926-1927	44
1938-1939	47
1954-1955	64
1955-1956	57
1958-1959	69
1962-1963	70

ఆవిధంగా సోవియట్ దేశంలో గత శతాబ్దానంతరం, సగటు ఆయుర్దాయం రెండింతలకంటె ఎక్కువ అయింది. జీవిత పరిస్థితులూ, విజ్ఞానశాస్త్రమూ అభివృద్ధి అవుతున్న కొలదీ అది ఇంకా ఎక్కువ అవుతుంది.

పైన చెప్పిన ఆయుర్దాయపు సూచిక ఇప్పుడు జన్మిస్తున్నవారికి వర్తిస్తుంది. అంటే 1963లో జన్మించినవారు సగటున 70 సంవత్సరాలు జీవిస్తారన్నమాట. ఇప్పుడున్న మరణాల సంఖ్యను బట్టి చూసినా, జీవిత పరిస్థితులను బట్టి చూసినా, వైద్యశాస్త్ర అభివృద్ధిని బట్టిచూసినా యీసగటు ఆయుర్దాయము 70 సంవత్సరములకు మించవచ్చునని అంచనా వేయబడుతోంది.

ప్రజల ఆయుర్దాయాన్ని పెంచడానికి వీలైన పనులన్నీ సోవియట్ దేశంలో నెరవేర్చబడుతున్నాయి. గర్భిణీస్త్రీల ఆరోగ్యాన్ని కాపాడేటందుకు దేశమంతటా వేలకొలది ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పబడివున్నాయి. దేశంలో జరిగే ప్రసవాలలో అత్యధికభాగం మెటర్నిటీ ఆస్పత్రులలోనే జరుగుతున్నాయి.

సోవియట్ దేశంలో 5 లక్షలకు పైగా డాక్టర్లున్నారు. వారంతా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. సోవియట్ జనాభా, ప్రపంచ జనాభాలో 14వ వంతు అయివుండగా సోవియట్ దేశంలో వున్న డాక్టర్ల సంఖ్య ప్రపంచ డాక్టర్ల సంఖ్యలో 4వవంతు. డాక్టర్ల సంఖ్యలో సోవియట్ దేశానిదే అగ్రస్థానం, ఈదేశంలో ప్రతి 10 వేల మంది పౌరులకు 23గురు డాక్టర్లచొప్పున వున్నారు. అమెరికా, పశ్చిమ జర్మనీ, ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఇతర దేశాలలోనూ ఆ సంఖ్య 20 కంటె ఎక్కువలేదు.

అంటువ్యాధులు నిర్మూలన మనిషి ఆయుర్దాయాన్ని పెంచడానికి తోడ్పడుతుంది. సోవియటు దేశంలో ప్రజల ఆయుర్దాయం పెరడానికి ముఖ్యకారణం మందులే గాక, అక్కడి జీవిత పరిస్థితులు కూడా ఆ దేశంలో ఇప్పుడు ఏటా 1 కోటిమందికిపైగా మాతనగృహాలలోకి మారుతున్నారు. సాలీనా 8కోట్ల చదరపు మీటర్ల వైశాల్యం గల నూతన గృహాలు నిర్మింపబడుతున్నాయి. మనంనివసించే గృహాలు ఎంత ఆరోగ్యవంతంగావుంటే మనలో పనిచేసే సామర్థ్యం అంత ఎక్కువ అవుతుంది.

సోవియటు ప్రజల ఆయుర్దాయము పెరిగేటందుకు తీసుకోనబడే ప్రతి కొత్తచర్య ఇదివరకటికంటె కష్టమైనప్పటికీ అదిఖరగాలి, మానవశరీరం ముసలిదై పోతూండటంవల్ల సంభవించే వ్యాధులను నిర్మూలించడంకంటె అంటువ్యాధులను నిర్మూలించడం తేలిక.

సోవియటు దేశంలో ఇప్పుడు, వార్ధక్యంపట్ల వుండే దృక్పథమే మారిపోయింది. 60 ఏళ్ళ వయస్సు వస్తే ముసలివారైనట్లే భావింపబడటంలేదు. నిజానికి 60-70ఏళ్ళ మధ్య కాలం చాలామందికి చాలా ప్రయోజనకరమైనదిగా భావించబడుతోంది.

ఒక వంద సంవత్సరాల క్రితం 40-50 ఏళ్ళవారు ఎక్కువ మంది మరణిస్తూవుండేవారు, నేడు 70-80 ఏళ్ళదాకా బ్రతుకుతున్నారు. ఇదంతా కూడ సోవియటు దేశం సాధించిన అద్భుతమైన సాంఘిక ప్రగతియొక్క ఫలితమేననిచెప్పాలి.

ప్రత్యేకించి శిశు మరణాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో గొప్ప విజయాలు సాధింపబడ్డాయి. విషవాయికి పూర్వం ఏడాది వయస్సులోపలగల పిల్లలలో ప్రతివంద గురికి ఒకడుచొప్పున మరణిస్తూ వుండేవారు, రాజకుటుంబాలలో కూడ అవి నూటికి 7 వంతున సంభవిస్తూ వుండేవి. ఈనాడు అంటే విప్లవం జరిగిన అర్ధశతాబ్దం తరువాత సోవియటుదేశం మొత్తంమీద ఒక సంవత్సరంలోపు పిల్లలలో సంభవించే మరణాలు నూటికి 3కంటె ఎక్కువ లేవు.

విజ్ఞాన శాస్త్రం సాధించిన విజయాలు, మెరుగైన జీవిత పరిస్థితులు, ప్రజల సంస్కృతి పెరగడం ఇంకా అనేక ఇతర అంశాలు, సోవియటు ప్రజల ఆరోగ్యం మెరుగవడానికి ఆయుర్దాయం పెరగడానికి తోడ్పడుతున్నాయి

లేఖావళి

పాతమల్లేపల్లిలోని సౌకర్యాలు

ఆర్యా!

హైదరాబాద్‌పట్టణం 84 చదరపు మైళ్ళ వైశాల్యంతో కూడియున్నది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్మింపబడుతున్నది. వేనికని కూడా కొరతలేదు.

కాని ఈ విశాలనగరములో లెక్కపెట్టలేనన్ని బస్తీలుకలవు. అందులో ముఖ్యమైనవేమనిపించిన పాతమల్లేపల్లి ఒకటి. నిజంగా చెప్పాలంటే ఈ పాతమల్లేపల్లికంటే వెనుకబడిన బస్తీ మరియొకటి లేదనటలో సందేహమేమీ లేదు. ఉదాహరణమునకు ఈ క్రింద కొన్ని ముఖ్యవిషయాలు పేర్కొంటున్నాము.

ఇచ్చటి ప్రాంత ప్రజలకు ప్రతి యొక్క సౌకర్యము కొరతగానే యున్నది. ముఖ్యంగా బాగే మంచినీళ్ళతో సహా ఈ ప్రాంతంలో మంచినీటి నల్లాలు కొన్నిమాత్రమే యున్నవి అవికూడా పరిసర ప్రాంత ప్రజలకిండ్లకు ఒకటి, రెండుఫర్లాంగుల దూరములో యున్నవి. ఆ దారికే బిందెడునీళ్ళకు గంటల తరబడి పడిగాపులు పడాలి పైగా పోట్లాటలు. ఈ పాతమల్లేపల్లిలో గల్లీలు ఎక్కువ. ఏ గల్లీలో కూడా సరిగా వీధిదీపాలు లేవు. గల్లీలలో నున్న తోవలలో నల్లాల వద్దలు పైకి తేలినవి. ఈ గల్లీలలో సిమెంటు కాని డాంబర్‌రోడ్లు కాని లేవు. ఈ గల్లీలలోని తోవలన్ని పట్టి మట్టి నేలలు. పైగా ఎత్తుగల్లాల తోవలు మరియు రాత్రులందు చిమ్మచీకట్లు. రాత్రివేళలందు ఈ తోవలు నడవాలన్న గల్లీలతోవలు రాతిసి గుహాకు వెళ్లుతున్నట్లు అగుపడుతుంది. కొద్ది మాసాలలో వర్షాకాలంరాబోతున్నది. అప్పుడుకూడా ఈ గల్లీల సంగతి ఇట్లాగేయున్న పెద్దపెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశాలున్నవి. ఇప్పుడు కూడా ఎవరైనా కొత్తవారు ఈ గల్లీలగుండా కొంచెం వేగంగా రాత్రివేళలందు సైకిలునడిపిస్తేచాలు వాడు చక్కగా స్వర్గానికో లేక నరకానికో వెళ్ళాల్సిందేకాని ఇంకో మార్గ మేమీ లేదు.

ఇప్పుడు అమలులో ఉన్న ఇంకొన్నిసౌకర్యాలు ఆ ఉన్నకొద్దిపాటి విధి దీపాలు ఎక్కడైతే ఇనం ఎక్కువ నడుస్తారో అచ్చటి విద్యుద్దీపాలు సరిగాలేవు. నడవని తోవలలోనే ఎక్కువున్నాయి. "దోక తమాషా" ఇప్పటికైనా కళ్ళకు పాతమల్లేపల్లి కొత్తగా కళకళలాడునట్లు చూచేందుకయి వెయ్యేనికళ్ళతో వేచిచూస్తున్నాము! కార్యదక్షతగల ప్రభుత్వాధికారులు సరిపడు సౌకర్యాలు కల్పించి మా న్యాయమైన కోర్కెలు తీర్చగలరని ఆశిస్తున్నాము.

ఇట్లు
ఆర్. జ్ఞానేశ్వర్‌రావ్
టి. రావ్
పాతమల్లేపల్లి
హైదరాబాదు 21-12-1965

విశ్వవిద్యాలయ నిబంధనలు

ఆర్యా!

ప్రస్తుతము ఆంధ్ర ప్రదేశ్‌లో "మూడు" విశ్వవిద్యాలయములు గలవని చెప్పుట యెంతయో గౌరవదాయకమైన విషయము, కాని ఆంధ్ర మరియు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయములు ప్రవేటు విద్యార్థులను ఉన్నత విద్యావధులకు (పి. యు, పి. యు. బి. కాం) కూర్చుండుటకు సదవకాశమును గల్గించుచున్నవి.

"ఈవిధముగా ప్రవేటు పరీక్షలకు కూర్చుండుటకుగాను ఉండవలసినఅర్హతలు యేమనగా (1) కనీసము రెండు సంవత్సరములు ఆ విశ్వవిద్యాలయపు ప్రాంతములలో నుండవలయునులేదా (2) కిందటి తరగతులు విశ్వవిద్యాలయములలో చదివి వుండవలయును"

ఈనిబంధనలవలన ఉస్మానియావిశ్వవిద్యాలయములో చదివి తెలంగాణా ప్రాంతములో నున్నవారికి ప్రవేటుగా చదువుటకు అవకాశములేకపోవుట మిగుల విచారకరము-

ఉస్మానియా విశ్వవిద్యాలయము, ఉపాధ్యాయులను మరియు స్త్రీలను మాత్రమే ప్రవేటుగా చదువుటకు అవకాశము కల్పించుచున్నది. ఒకేరాష్ట్రములోని మూడు విశ్వవిద్యాలయములు, ఒకేమాదిరి "నిబంధనలు" లేకపోవుటవలన, ఉస్మానియావిశ్వవిద్యాలయపు ప్రాంతములో నివసించుచూ విద్యనార్జించవలయునని కుతూహలపడుచున్న ఉద్యోగులుచాలా ఇబ్బందులకు గురియగుచున్నారని చెప్పుటలో యెంతయో అతిశయోక్తిలేదు. దీని విషయమయి విశ్వవిద్యాలయపు అధికారులు మరియు విద్యాశాఖాధికారులు మరియు విద్యావేత్తలు తమదృష్టిని మరల్చకుండుట మిగుల శోచనీయము.

పైవిషయమును గుర్తించిరాలోపు విద్యాసంవత్సరము నుండి యైనను (1966-1967) విశ్వవిద్యాలయపు అధికారులు "నిబంధనలను" సడలించి, తెలంగాణా ప్రాంతములో ఉద్యోగము చేయుచున్నవారందరిని ప్రవేటుగా చదువుటకుగాను (పి. యు. పి. యు. బి. కాం) సదవకాశము కల్పించవలయు ని కోరుచున్నాము-

గద్వాల
తేది 19-12-65

ఇట్లు
డి. ఉమామహేశ్వరరావు
యం. సుబ్బరాయుడు

ప్రవాసాంధ్రులు

ఆర్యా!

ఈనాడు రాష్ట్రేతర ఆంధ్రుల సంఖ్య కోటికి దగ్గరగా చేరుతోంది. విదేశాల్లో ముఖ్యముగా మలేషియా, బర్మా, మారీషస్, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా మొదలగు దేశాలలోనే మొత్తం పది లక్షలకుపైగా ఆంధ్రులు ఉన్నారు. భారత దేశములోనూ, విదేశాలలోనూ ప్రవాసాంధ్ర సంఘాలనేకము ఉన్నాయి. ఒకరిగురించి మరొకరికి తెలియనిస్థితిలో ఉన్నారు. దేశములోని దేశములో తెలుగుతనం నిలుపుకోవడము కోసము కృషి చేయవలసి ఉంది.

ప్రవాసాంధ్రుల పరస్పర దర్శనిగా, వారు వివిధ రంగాలలో సాధించిన విజయాలను అందజేయడానికి, పరిసాధక బాధకాల్ని అటు ప్రభుత్వము, ఇటు తోటి ఆంధ్రుల దృష్టికి తేవడానికి ఒక పత్రిక అవసరమని తీర్మానిస్తున్నాము. ప్రవాసాంధ్రుల పురోభివృద్ధికై "ప్రవాసాంధ్ర" అనే త్రైమాసిక ప్రారంభించి యీ సంకల్పాన్ని తొలివడిగా అందిస్తున్నాము.

ఆంధ్ర ప్రవాసాంధ్ర సోదరులంతా మాయీప్రయత్నానికి చేయూతనిచ్చి, మాధ్యేయాన్ని జయప్రదము చేయకోరుచున్నాము.

భవదీయుడు
వి. రామకృష్ణంరాజు
కార్యదర్శి
ప్రవాసాంధ్ర సంఘము

హైదరాబాద్
(మ. ప్ర.)
27-12-65

ఆరోగ్య, వైద్య, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

అమలు పరచడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర

మద్రాసు, డిసెం 27

ప్రజారోగ్య, వైద్య, కుటుంబనియంత్రణ కార్యక్రమాలు అమలు పరచడములో స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే పాత్ర విషయమై జాతీయ స్థాయిలో మద్రాసులో ఈనెల 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే గోష్ఠి సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ మంత్రిణి రాజకుమారి అమృతకౌర్ ప్రారంభిస్తారు. మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భముగా ఏర్పాటు అయ్యే ప్రదర్శనకు మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ మంత్రిణి శ్రీమతి తోతి చెంగమ్మ ప్రారంభోత్సవంజరుపుతారు.

జర్మన్ పరిశ్రమల్లో విదేశాల పెట్టుబడులు

బాన్, డిసెం 27

విదేశాలనుంచి వచ్చే శ్రీముతులు, పెద్ద సంస్థలు పశ్చిమ జర్మనీలో పరిశ్రమలకోసం అయితేనేమి, యితర వ్యాపారాల్లోనయితేనేమి బాగా పెట్టుబడులు పెడుతున్నారు. ఎంతో ఆసక్తితో, శ్రద్ధతో యిక్కడి వ్యాపారాల్లో, పెద్దపెద్దపెట్టుబడులుపెడుతూ పాల్గొనేవారి సంఖ్య ఎప్పటికప్పుడు అధికం అవుతూనే వున్నది. దీనివిలాభాను రావటమేగాక, లావాదేవీల విషయంలో యీ దేశంలో లభించే సంపూర్ణ పాతంత్ర్యం, కామన్ మార్కెట్‌లో యీ దేశానికివున్న సభ్యత్వం- మొదలయిన అంశాలు విదేశాల వారిని బాగా ఆకర్షిస్తున్నాయి. విదేశీ పెట్టుబడులకు సంబంధించిన పరిశోధనా కార్యక్రమాన్ని యిటీవలనే జర్మన్ ఫెడరల్ బ్యాంకువారు పూర్తిచేశారు. విదేశాలనుంచి పశ్చిమ జర్మనీకి లభించిన పెట్టుబడుల స్వరూపాలు ఎంతో ఆశాజనకంగా వున్నట్లు యీ బ్యాంక్ తెలియచేసింది.

పశ్చిమ జర్మనీలోని పారిశ్రామిక సంస్థలలోను, కంపెనీలలోను విదేశాల పెట్టుబడి దాదాపు పదకొండు బిలియన్ల జర్మన్ మార్కుల మేరకు వున్నట్లు వెల్లడయింది. మొత్తం 8,810 సంస్థల్లో పరిశీలనం వంతున యీ మొత్తాన్ని పంపిణీచేశారు. చాలా మంది విదేశీయులు పశ్చిమ జర్మనీలోని పెద్ద కంపెనీల్లో మాత్రమే తమ ధనాన్ని పెట్టుబడిగా పెడుతున్నారు. చిన్న కంపెనీల వైపు ఎక్కువమంది వెళ్ళరు. విదేశాలనుంచి వచ్చిన యీ మూలధనం డబ్బు రూపాలవరకు కేవలం 28 పెద్ద సంస్థలలోనే వుండిపోయింది. కనీసం నూరు మిలియన్ల జర్మన్ మార్కులు ప్రతి సంస్థలోనూ వుండాల్సిందే. ఒకప్పుడు యీ వాటా ధనం చాలా తక్కువ వుండేది. సంవత్సరాలుగడుస్తున్న కొద్దీ కొద్ది కొద్దిగా పెరిగి యీస్వరూపాన్ని సంపాదించుకోగలిగింది. అందువల్లనే, పశ్చిమ జర్మనీలో యీ విదేశీ పెట్టుబడులు, యుద్ధానికి ముందునుంచే వుండేవని ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం. మొత్తం. యీ వలనే 1958 లో విదేశీ పెట్టుబడులమీద ఆంక్షలను తొలగించిన సంవత్సరంలో బాగా పెరిగింది.

విదేశీ పెట్టుబడులుకూడా కేవలం ఒక్క రంగానికో పరిమితంగాక, అన్ని శాఖల్లోను వున్నాయి. నూనె శుద్ధి కర్మాగారాల్లో ఎక్కువ విదేశీ పెట్టుబడులున్నాయి. ఇలా టివి 20 సంస్థలలోవున్న విదేశీ పెట్టుబడుల మొత్తం దాదాపు ఐదు వందల మిలియన్ల డాలర్లు టాయి. తరువాతి స్థానం ఉక్కు, యంత్ర నిర్మాణ, రాసాయనాలు. నౌకల విభాగాలకు లభిస్తుంది. ఇందుకు సంబంధించిన నాలుగు వందల సంస్థలలో 1.9 బిలియన్ల జర్మన్ మార్కులు (అంటే 476 మిలియన్ల డాలర్లు) పెట్టుబడి వుంది.

తరువాత, ఆహార పదార్థాల సంస్థలలో 1.2 బిలియన్ల డాలర్ల జర్మన్ మార్కులు (అంటే 300 మిలియన్ల డాలర్లు) వున్నాయి. ఇలాంటి సంస్థలు దాదాపు 148 వున్నాయి. రసాయనిక శాస్త్రరంగంలో మరో 1.2 బిలియన్ల జర్మన్ మార్కులు పెట్టుబడి రూపంలో వున్నాయి. ఈ రసాయనిక పదార్థాల సంస్థలు కనీసం 292 వున్నాయి. ఎలక్ట్రానిక్స్, యంత్ర నిర్మాణం, తదితర పరిశ్రమల్లోకూడా విదేశీ మూలధనం బాగానే వుందని అంచనా.

ఈ మూలధనాన్ని పంపే దేశాల సంగతి పరిశీలిద్దాం. మొత్తంలో 80 శాతం మూలధనాన్ని నాలుగుదేశాలు పంపుతున్నాయి. వాటిలో అమెరికాకు తొలిస్థానం లభిస్తుంది. 8.9 బిలియన్ల జర్మన్ మార్కులను పంపే అమెరికా మొత్తం ధనంలో 34.1 శాతాన్ని యిస్తుందన్నమాట. తరువాత నెదర్లాండ్స్. ఈ దేశంనుంచి 1.9 బిలియన్ల జర్మన్ మార్కులు పశ్చిమ జర్మనీకి చేరుకుంటున్నాయి. మిగిలిన రెండు దేశాలు-స్విట్జర్లాండు, గ్రేట్ బ్రిటన్‌లు. ఈ నాలుగు కలిపి మొత్తం మూలధనంలో 80 శాతాన్ని అందజేస్తున్నాయి ఫ్రాన్స్, బెల్జియం, స్వీడన్ తదితర దేశాలుకూడా తమ తమ స్థాయినిబట్టి యిక్కడ పెట్టుబడులను పెట్టగలుగుతున్నాయి

ఇండియాలో బ్రిటిష్ ఇన్‌ఫర్మేషన్ సర్వీసెస్ కొత్త డైరెక్టరు

లండన్, డిసెం 27

ఇండియాలో బ్రిటిష్ ఇన్‌ఫర్మేషన్ సర్వీసెస్ కొత్త డైరెక్టరు ఆర్. మెక్. సి. పాంపిల్స్ ఈ నెల ప్రారంభంలో న్యూఢిల్లీలో తన పదవిలో చేరినారు. పాంపిల్స్ దంపతులు దాదాపు పది సంవత్సరాల తరువాత ఇండియాకు తిరిగి వచ్చినారు. ఆదిలో బొంబాయిలో ఆర్థిక వ్యవహారాల విభాగ సమాచార శాఖాధికారిగానూ, ఆ తరువాత 1962 లో న్యూఢిల్లీలో ప్రధాన సంపాదకుడుగానూ, 1958 నుంచి 1961 వరకూ డిప్యూటీ డైరెక్టరుగానూ- ఇండియా బి. బి. ఎస్. లో పాంపిల్స్ 1949 నుంచి 1956 వరకూ పని చేసినారు.

ఆహార కొరత:

ఉప్పుడు బియ్యం ఉపయోగాలు

మన దేశములో ఉత్పత్తి అవుతూన్న బియ్యములో నూటికి 57 వంతులు ఉప్పుడు బియ్యమే. మన దేశపు తూర్పు ప్రాంతములోనూ, దక్షిణ భారత దేశములోని తూర్పు తీర ప్రాంతములలోనూ ప్రజలు ఎక్కువగా ఉప్పుడు బియ్యాన్ని వాడుతున్నారు. తేరళలో నూటికి 92 వంతులు, బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో నూటికి 90 వంతులూ ప్రజలు ఉపయోగిస్తూన్నది ఉప్పుడు బియ్యమే. ధాన్యాన్ని ఉప్పుడు బియ్యముగా మార్చడంలో ఎన్నో ఉపయోగాలున్నాయి బియ్యములోని పోషక పదార్థాలు వ్యర్థము కాకుండా వుండటానికి ధాన్యమునుండి ఉప్పుడుబియ్యాన్ని తయారుచేయడం ఒక్కటే సరియైన పద్ధతి. ఉప్పుడు బియ్యాన్ని కడిగినప్పుడూ, వండినప్పుడూ దానిలోని పోషక పదార్థాలు వ్యర్థముకావు

పచ్చి బియ్యాన్ని తయారుచేసేటప్పుడు దానిలోని బి-1 విటమిన్ ఎక్కువ భాగం వృథా అయిపోతుంది. ముఖ్యంగా బియ్యాన్ని తెల్లగా పట్టేటప్పుడు బి విటమిను మరింత వ్యర్థము వుతుంది. మిల్లు ద్వారా తయారయిన పచ్చిబియ్యం కంటె ఉప్పుడుబియ్యంలో ఎక్కువ రిబోఫ్లావిన్ 2 నుండి 4 రెట్లు థయామిన్, నయాసిన్‌లు ఉంటాయి. మెత్తని రకాలను, ముతక రకాలను మిల్లులో ఆడేటప్పుడు ఎక్కువగా నూకవస్తుంది. ఈ రకం ధాన్యాన్ని ఉడకబెట్టి ఉప్పుడు బియ్యముగా తయారుచేయడం వలన పై ఊక మలభముగా వేరుఅవడమే కాకుండా నూక కూడా బాగా తక్కువ వస్తుంది. దీని వలన దిగుబడి బాగా ఎక్కువ వస్తుంది. ధాన్యాన్ని ఉప్పుడు బియ్యముగా తయారుచేసేటప్పుడు గిజలో నిచముగు తొలగించబడి బియ్యం ఎక్కువ కాలం నిలవ ఉండటానికి దోహదమౌతుంది. ఉప్పుడు బియ్యానికి పురుగుపట్టేప్రమాదము పచ్చిబియ్యమ్ము కంటే తక్కువ. పచ్చిబియ్యాన్ని కడిగి వండునప్పుడు 100కి 27 వంతులు థయామిన్ నష్టమైతే ఉప్పుడుబియ్యాన్ని కడిగి వండునప్పుడు 100కి 3కవంతుల థయామిన్ మాత్రమే నష్టమవుతుంది. ఉప్పుడు బియ్యపు అన్నం పచ్చిబియ్యపు అన్నం కంటే ఎక్కువకాలము నిలవఉంటుంది.

సాధారణంగా ఉప్పుడుబియ్యం ఒక విధమైన వాసనతో కూడి వుంటుంది. పచ్చిబియ్యంలో అట్టువంటి వాసన ఉండదు. దీనికి కారణం ధాన్యాన్ని సరియైన పద్ధతిలో ఉడకబెట్టక పోవడమే సరియైన పద్ధతిలో ధాన్యాన్ని ఉడకబెట్టినట్లయితే ఈ వాసనలేకుండాచేయవచ్చును. సాధారణంగా భారీయెత్తున తయారుచేసే ఉప్పుడు బియ్యం కంటె ఇంటి వద్ద తక్కువ ప్రమాణములో తయారుచేసే ఉప్పుడుబియ్యంలో దెబ్బ వాసన ఉండదు.

ఉత్తర ప్రదేశ్‌లో 'పేలా' అనే పద్ధతిపై ఉప్పుడు బియ్యాన్ని తయారు చేస్తున్నారు. ఈ పద్ధతి ప్రకారము ధాన్యాన్ని నుంచినీటిలో 24 నుండి 48 గంటల వరకు నన్నని మంటపై బట్టిమీద ఉడకబెట్టారు. ఈ బట్టిలో నంట చెరుకుగా ధాన్యపు ఊకను ఉపయోగిస్తారు. తరువాత ఈ ఉడికిన ధాన్యాన్నితీసి ఇసుకతో కలిపి బాగా వేడిగాఉండే మంటపైన ఐదుదినాల పాటు చేసుకారు ఈ విధముగా చేసునప్పుడు పొడవుగాఉండే కర్రతోగాని, గరిటెతోగాని కలియపెట్టుకారు. గింజలలోని తేమను పోగొట్టడానికి ఈ విధముగా చేస్తారు. దీని తరువాత ఈ ధాన్యాన్ని రెండు రోజులపాటు ఎండలో ఎండ బెట్టుకారు. ఈ పద్ధతి వలన బియ్యానికి ఒకవిధమైన సువాసనవస్తుందని ఉత్తరప్రదేశ్‌లో ఈ పద్ధతిని అవలంబించేవారు చెప్తారు. ఈ పద్ధతి వలన ధాన్యాన్ని ఆడేటప్పుడు నూక చాలా తక్కువగావస్తుంది. పంజాబ్‌లోకూడా ఈ పద్ధతినే అవలంబిస్తున్నారు.

ఉప్పుడు బియ్యాన్ని తయారుచేయడములో మైసూర్‌లోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ సంస్థవారు ఒక కొత్త పద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ పద్ధతిప్రకారము ఒక కొట్టెను నీటితోనింపుకారు. తరువాత 65 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వచ్చేవరకూ ఆ నీటిని ఆవిరితో వెచ్చబరిస్తారు. ఆ తరువాత ఆ నీటిలో ధాన్యాన్నిపోసి కదుపుకారు నీటి పైభాగానికి పొట్లు, తెప్పలు తేలుకాయి దీనిని తొలగించి వేస్తారు. 8 నుండి 8½ గంటల వరకూ 65 డిగ్రీల నుండి 70 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో ఈ ధాన్యాన్ని నానబెడ్తారు. తరువాత ఈ నీటిని వడియగట్టి ఆవిరి లోపలికి పోనిస్తారు. ధాన్యములో వుండే కొద్ది నీరు కూడా బయటికిపోయేఏర్పాటు చేస్తారు ఈ ఆవిరి ధాన్యమంతటా వ్యాపించి ఒకేపద్ధతిని ధాన్యంఉడికేటట్లుచేస్తుంది. కొట్టెపై నుండి ఆవిరి వెలుపలికి వచ్చేసరికి ధాన్యమంతా సరియైన పాళ్ళలో ఉడికి సిద్ధంగా వుంటుంది. వెంటనే ఈ ధాన్యాన్ని కొట్టె నుండి తొలగించివేస్తారు. ఏమాత్రం ఆలస్యం చేసినా ధాన్యం ఎక్కువగా ఉడికి పోతాయి. ఇదివరలో ఈవిధంగాఉడికినధాన్యాన్ని పైకి తీయడానికి మనుష్యులనే ఉపయోగించేవారు. ఇప్పుడు కొట్టెఅడుగు భాగంలో 12 అంగుళాల వ్యాసాన్ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా త్వరితముగా ధాన్యాన్ని బయటికి తొలగించే సౌకర్యం కలిగింది.

ఆహారపు కొరతను ఎదుర్కొన వలసిన ఈ రోజులలో పచ్చి బియ్యానికి బదులుగా ఉప్పుడు బియ్యాన్ని వాడటము వలన ఎక్కువ బియ్యం దిగుబడి రావడమే కాక పౌష్టిక శక్తి ఎక్కువగాఉండే ఉప్పుడు బియ్యం మనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

(ఐ.ఎ.ఎ.ఆర్)

నాల్గు రాష్ట్రాల ఆహార పరిస్థితి

న్యూఢిల్లీ డిసెం 27

గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు ఈ నెల 29న కేంద్ర ఆహార మంత్రి సి. సుబ్రహ్మణ్యాన్ని కలిసి ఈరాష్ట్రాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పంపకానికి సంబంధించిన సమస్య చర్చిస్తారు.

మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్ లలో ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితి చాలా క్లిష్టంగా ఉన్నది. లేపు ఉదయం శ్రీ సుబ్రహ్మణ్యం యునైటెడ్ స్టేట్సునుండి తిరిగి వస్తున్నారు.

....

యునైటెడ్ స్టేట్సులో క్రిస్మస్ మరణాలు

షికాగో, డిసెం 27

మూడు రోజుల క్రిస్మస్ సెలవుల్లో ట్రాఫిక్ ప్రమాదాలందు యునైటెడ్ స్టేట్సులో 697 మంది చనిపోయారు.

మావో అయోమయ పరిస్థితి

న్యూఢిల్లీ, డిసెం 27

మావోకు 1965 డిసెంబరు 26 నాటికి 72 ఏళ్లుదాటాయి. చైనాలో విపరీతమయిన నిరాశా, నిస్పృహలతో ఉన్న వ్యక్తి ఆయనే రివిజనిస్టులు అధికారాన్ని ఎక్కడచేజిక్కించుకుంటారో అన్న భయంతో దానిని అరికట్టడానికి చైనాలోని యువజనులలో 'విప్లవాత్మక దృక్పథాన్ని' పెంపొందించడానికి ఆయన అహర్నిశలూ కృషి చేస్తున్నాడు.

మావో భావాలను యేళ్ల తరబడి మననంచేస్తున్నా మావోకు సంతృప్తికరమయిన రెండవ శ్రేణి నాయకత్వం చైనాలో సృష్టి కాలేదు.

చైనాలోని యువజనులను కొత్త ఫక్కీలో తీర్చిదిద్దడానికి కొత్త నాయకులకోసం అన్వేషణ జరుగుతోంది. ఈ అన్వేషణలోనే జాంగ్ చైని చెలికత్తెచ్చాడు. చైనాలోని వార్తాపత్రికలు నెల, వార పత్రికలు, రేడియో వాంగ్ చై 'విప్లవాత్మక దృక్పథాన్ని' చేనోళ్ళ కొనియాడుతున్నాయి నాటకాలు, గేయాలు, పాటలు, పోస్టర్లు కరపత్రాలు, ఆయన ప్రసంగాలతోనే నిండిఉంటున్నాయి.

చైనాలోని ప్రజలు ముఖ్యముగా యువజనులు అభ్యుదయ పురోభివృద్ధి నొందుతున్న విప్లవాత్మకపంథా' వైపు రవ్వంతకూడ మొగ్గడం లేదని చైనా పాలకులు నిరంతరంగా వ్యథచెందుతున్నారు.

అప్పటివరకూ అనామకుడుగాఉన్న వాంగ్ చై నిలకడగా పైకిలేవనెత్తుతూ చైనా పరిపాలనా వ్యవస్థయొక్క అధికార పతాకలో ఒకవ్యాపారం వాగ్రాయడం జరిగింది. విప్లవపంథా పురోభివృద్ధిచెందడానికి శత, సహస్ర సంవత్సరాల పాటయినా కృషిసాగాలనీ